వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 31, మార్చి 2023 16 పేజీలు

సీపీలో శ్రీ రాముణ్ణి చూసిన

## నగర ప్రజలు



2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31
సహర్
ఉ॥ 04 : 46



## ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టుల భర్తీ..

# ఎన్నడో..?

ముమ్మరంగా సాగుతున్న పనులు కొరవడిన పర్యవేక్షణ

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:**
గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018లో ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఆయా పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లను నేటికీ నియమించలేదు. అయితే పాత గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కొత్త గ్రామపంచాయతీలలో అదనపు బాధ్యతలను అప్పగించారు. వారే ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ఎ నిబంధనల ప్రకారం ఒక్కొక్క గ్రామపంచాయతీ ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉండాలి. కానీ అన్ని గ్రామపంచాయతీలకు లేరు.

2లో..





## కేసిఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- సీతారాముల కళ్యాణంలో సతీసమేతంగా మంత్రి పూజలు

**రాయపర్తి, మార్చి 30, ప్రభాతవార్త**
సీఎం కేసిఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2లో...

ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరకు అమ్మకాలు
ప్రైవేట్ సైన్యంతో గ్రామాల్లో తనిఖీలు

## నడికూడలో జోరుగా మద్యం సిండికట్



2లో...

**నడికూడ, ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలో మద్యం సిండికేట్ జోరుగా సాగుతోంది.

## పంట నష్టం నమోదు సరిగ్గా చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**వరంగల్ ప్రభాతావార్త 30:** అకాల వర్షం వల్ల పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించేందుకు చేస్తున్న పర్వే పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.

2లో...



# సీపీలో శ్రీ రాముణ్ణి చూసిన నగర ప్రజలు

(మొదటి పేజీ తరువాయి..)

**- కబ్జారాయుళ్లకు కాల యముడుగా మారిన వరంగల్ సిపి**

**- భూ రాక్షసుల నుండి బాధితులకు విముక్తి**

**వరంగల్ క్రైం ప్రభాతవార్త 30:** దేశంలో భక్తులు శ్రీరామ నవమి సంధర్భంగా శ్రీ సీతరాముల కళ్యాణవేడుకలు ఘనంగా నిర్వహించు కుంటుంటే గ్రేటర్ వరంగల్ ప్రజలు అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. నగరంలోని భాలాజీ నగర్ కు చెందిన నిరుపేదలు వరంగల్ పోలీస్ కమీషనర్ రంగనాథ్ చిత్ర పటానికి క్షరాభిషేకం చేసి వారి కృతజ్ఞతలు చాటుకున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వైభోగం జరిగే వేళనే వరంగల్ పోలీస్ బాస్ ప్లెక్సీ వద్ద దేవుడికి చేసినట్లు పూజలు నిర్వహించి పాలాభిషేకం చేసి తమ భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. గురువారం ఏనమాములకు చెందిన దండుపాళ్యం బ్యాచ్ ఆక్రమించుకుని భాదితులను భయబ్రాంతుకు గురి చేయడంమే కాకుండా భౌతిక దాడులకు పాల్పడ్డారని వరంగల్ సిపికి పిర్యాదు చేశారు. సరిగ్గా తిని తినక కూడబెట్టుకున్న డబ్బులతో కొనుగోల్లు చేసిన భూములను కొందరు భూకబ్జాదారులు అన్యాక్రాంతం చేశారని భాదిత కుటుంబాలు ఆవేదన వెల్లబుచ్చుకున్నారు. రెక్కాడితే డొక్కాడని నిర్భాగ్యుల భూములు కబ్జాచేసిన అక్రమార్కులపై సీరియస్‌గా స్పందించిన కమీషనర్ ఈస్ట్‌జోన్ డిసిపి పుల్ల కుమార్,



టాస్క్‌ఫోర్స్ ఎసిపి డా.జితెందర్ రెడ్డి, మామునూర్ ఎసిపి టి.కృపాకర్, ఎనుమాముల ఇన్స్‌పెక్టర్ ఎ.మహెందర్‌ల నేత్రుత్వంలో ఎస్ఒటి పద్ధతిలో సమగ్రా విచారణ చేపట్టారు. దాంతో వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి దండుపాళ్యం బ్యాచ్ దురాక్రమాలను వెలికి తీసి చెక్ పెట్టారు. వరంగల్ సిపి చూపించిన చొరవతో తమ భూములు తమకు దక్కడంతో ఆరంధోత్సవాలతో సంబరాటు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షాబోతు శ్రీనివాస్, కోదాటి రమేశ్, గౌస భేగం, ఆడెపు బిక్షపతి, రాజు, దేవుల పల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం నమోదు సరిగ్గా చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)






గురువారం జిల్లా కలెక్లర్ మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, మండల స్టాటిస్టికల్ ఆఫీసర్స్ తో పంట నష్ట సర్వేపైన కలెక్టర్ అత్యవసర సమావేవం ఏర్పాటు చేసి సలహాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన ఫార్మాట్లో జిల్లా పేరు, మండలం, గ్రామం, మొత్తం పంట నష్టం ఇలా సమగ్ర వివరాలతో కూడిన సమాచారాన్ని సింగల్ డాక్యుమెంట్లో సబ్మిట్ చేయాలని తెలిపారు. రైతు ఫోన్ నెంబర్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ ఐఎఫ్ఎస్సి కోడ్, బ్రాంచ్ పేరు అన్ని కరెక్ట్ గాపొందు పరుచాలన్నారు. కొన్ని మండలాల్లో తక్కువ డ్యామేజ్‌రిగి, కొన్ని మండలాల్లో ఎక్కువ డ్యామేజ్ జరగవచ్చని సర్వే వేగవంతంగా జరగడానికి ఉన్న టీంలను సర్దుబాటు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలుక్టర్ రెవిన్యూ శ్రీవత్సకోట, జె.డి.ఏ ఉషా దయాల్, ముఖ్య ప్రణాళిక అదనపు కలెక్టర్ శ్రీవత్సం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు ఎంపీడీవోలు ఎం.పీ.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ ఎన్నడో..?

**(మొదటి పేజీ తరువాయి..)**

దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలకు పనులు కల్పించే నిమిత్తం 2005, ఆగస్టు 25న అప్పటి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలి. పనులు చేపట్టేందుకు పర్యవేక్షించేందుకు గాను సిబ్బందిని కూడా నియమించారు. గ్రామ స్థాయి నుండి సిబ్బంది పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఎంత మంది కూలీలు హాజరవుతున్నారో, ఎంత పని జరిగింది తదితర వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ నేపథ్యంలో కొంత మేరకు సిబ్బంది కొరత ఏర్పడింది. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు మంజూరు కావడంతో వేగవంతం చేశారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌ల పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2018లో ప్రభుత్వం కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసింది. ఆయా పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లను నేటికీ నియమించలేదు. అయితే పాత గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కొత్త గ్రామపంచాయతీలలో అదనపు బాధ్యతలను అప్పగించారు. వారే ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ఎ నిబంధనల ప్రకారం ఒక్కొక్క గ్రామపంచాయతీ ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉండాలి. కానీ అన్ని గ్రామపంచాయతీలకు లేరు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్య ంలో ఈ పథకం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఫీల్డ్ అసిస్టెంట్‌ల నియామకం వారి వేతనా లు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్నవారితో నడిపిస్తుందే తప్ప ఖాళీగా ఉన్న పోస్టులను మాత్రం భర్తీ చేయడం లేదు. ఇదిలా ఉండగా 2020, మార్చిలో ఫీల్డ్ అసిస్టెంట్‌లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు ఎంతో కాలం ఆందోళన చేశారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు కూడా వారి ఆందోళనలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలగించిన తరువాత ఉపాధి పనుల పర్యవేక్షణ భాద్యత పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. ఉన్న పనులతో ఇబ్బంది కలుగుతుందని, పనిభారం పెరిగిందని పంచాయతీ కార్యదర్శులు అధికారులకు విన్నవించారు. మరో వైపు తొల గించిన ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లోకి తీసుకోవాలని ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రభుత్వం 2022, ఆగస్టులో తిరిగి ఫీల్డ్ అసి స్టెంట్లను విధుల్లోకి తీసుకుంది. గతంలో పని చేసిన గ్రామాల్లోనే తిరిగి వారిని నియమించారు. ఎఫ్‌ఎల పర్యవేక్షణలో ఉపాధి పనులు కొనసాగు తున్నాయి. కానీ కొత్త గ్రామపంచాయతీల్లో మా త్రం ఎఫ్‌ఎల నియామకంలో జాప్యం జరుగు తుంది. కొత్త వారిని నియమించాలని ప్రభుత్వం ఆదేశిస్తే ప్రక్రియ ప్రారంభిస్తామని అధికారులు అంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు కొత్త, పాత గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిసెంట్ల వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. పాత గ్రామపంచాయతీల్లో కూడా సుమారు 30 వరకు ఫీల్డ్ అసిసె ్టంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. పలు కారణాలతో సదరు పోస్టులు ఖాళీ అయినట్లు అధికారులు పేర్కొన్నారు. నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమిస్తామని అధికారులు అంటున్నారు. గ్రామాల్లో ఈజీఎస్ పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అవసరం ఎంతైనా ఉంది. కొత్త వారికి జాబ్‌కార్డులు జారీ చేయాలి, పనుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి. రోజు ఎంత మంది కూలీలు హాజరయ్యారు? ఎంత పని చేశారో తదితర వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉన్నందున ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే నియమించాలని పలువురు కోరుతున్నారు.

## కేసిఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం

(మొదటి పేజీ తరువాయి..)





శ్రీరామనవమి పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శం. వారి కళ్యాణోత్సవాలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. సీఎం కేసిఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం లభిస్తున్నదని అన్నారు. పురాతన దేవాలయాల పునరుద్దరణ చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మరిన్ని దేవాలయాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ పుణ్య కార్యక్రమాల్లో పాల్గొనడం తమ పూర్వ జన్మ సుకృతం అన్నారు. ప్రతీ ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు. సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి మండల నాయకులు నిధులు కోరగా మంత్రి ఎర్రబెల్లి తక్షణమే 50లక్షలు నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సీతారాముల కళ్యాణానికి స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జిల్లా సుధీర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందురు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎంపిటిసిలు బిల్లా రాధికసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో జోరుగా మద్యం సిండికట్

(మొదటి పేజీ తరువాయి..)

నూతనంగా ఏర్పడిన నడికూడ మండల కేంద్రంలోని వైన్స్ షాపులో మద్యం సిండికేట్‌గా ఏర్పడి నడికూడ మండల పరిదిలోని గ్రామాలకు ఎక్కువ దరకు విక్రయాలు జరుపుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా షాపు యజమానులు సిండికేట్ గా ఏర్పడి ఎక్కువ ధరకు మద్యం విక్రయిస్తున్నా చర్యలు చేపట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి.షాపు నిర్వహిస్తున్న యజమానులు అధికార పార్టీకి సంబందించిన నాయకులు కావడంతో పట్టించుకోవాల్సిన అధికారులు ప్రభుత్వ నిబందనలను అమలు పరచకపోవడం పలు విమర్శలకు తావిసు ్తంది.అంతే కాకుండా షాపు యజమానులు ఓ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పర్చుకోని గ్రామాల్లోని బెల్ట్ షాపులు తనిఖీలు చేస్తూ నడికూడ నుండి మాత్రమే విక్రయాలు జరపాలనే నిబందనలు పెడుతూ తనీఖీలో వేరే ప్రాంతాల నుండి తీసుకువచ్చిన మద్యాన్ని స్వాదీనపర్చుకొని లేనట్లయితే మద్యం సీజ్ చేస్తూ బెల్ట్ షాపు వారిని భయబ్రాంతులకు గురి చేస్తున్నారు.ఈ క్రమంలో మండలంలోని ఓ గ్రామానికి చెందిన కిరాణా షాపు అతను నడికూడ వైన్స్‌లో సిండికేట్‌గా ఏర్పడి మద్యం ఎక్కువ రేటుకు అము ్మతున్నారని నడికూడ మండల కేంద్రంలోని వైన్స్ వద్ద గొడవ జరిపారు.ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక క్వార్టర్ బాటిల్‌కు ఎమ్మార్పీ ధర కంటే 15 రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారని అడిగితే సరైన సమాదానం ఇవ్వడం లేదని చెప్పాడు. పరకాలలో సిండికేట్ లేదని నడికూడలో సిండికేట్ ఎందుకు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడున్న పలువురు సైతం సిండికేట్‌పై మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకొని మద్యం అధిక ధరలకు అరికట్టి మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# యువకుడి దారుణ హత్య

### వేధిస్తున్నాడని హత్య చేసిన యువతి

ఏటూర్‌నాగారం,మార్చి 30,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మూడవ వార్డుకు చెందిన రాంటెంకి శ్రీను అనే వ్యక్తి బుధవారం రాత్రి దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జాడి సంఘీత గత కొంత కాలంగా శ్రీను తనను వేధిస్తున్నాడని, వేధింపులు తాళలేక శ్రీనును బుధవారం రాత్రి హత్య చేసినట్లు తెలిపారు. శ్రీను గతంలో సంఘీతను వేధించగా, వేధింపులు భరించలేక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టగా,శ్రీను జైలుకు వెళ్లి వచ్చినా ప్రవర్తన మారక మరళా వేధిం పులకు పాల్పడటంతో బుధవారం రాత్రి కత్తితో పొడిచి హత్య చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపో యింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నేరాలు-దారుణాలు

## బీఆర్ఎస్ నాయకుడిపై అత్యాయత్నం



మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త మహబూబాబాద్ మున్సిపాలిటీ డివిజన్‌కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ అర్బన్ ప్రధానకార్యదర్శిపై అత్యాయత్నం జరిగింది. వివరాల్లోకి వెళితే.. బీఆర్ఎస్ నాయకుడైన బోగ రవిచంద్రను కుటుంబ కలహాల నేపథ్యంలో తన బంధువులైన ఐదుగురు వ్యక్తులు ఇనుపరాడ్లతో గురువారం రాత్రి దాడిచేశారు. బాధితుడు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య



లింగాలఘణపురం, మార్చి30 ప్రభాతవార్త : మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన లింగాలఘణపురం మండలం నెల్లుట్లలో జరిగింది. సంఘటకు సంబంధించి కడకంచి గట్టయ్య పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. నెల్లుట్ల గ్రామానికి చెందిన కడకంచి రాజు (28) అదే గ్రామంలోని ఎర్రకుంటలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు రాజు తండ్రి కడకంచి గట్టయ్య తెలిపారన్నారు. తన కుమారుడు సంవత్సరం క్రితం సరిత అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడని, ఆమె ఐదునెలల గర్భవతి అని, తన కొడుకు గతం నుంచి మతిస్థిమితం సరిగా లేదని, ఈ క్రమంలోనే గత వారం పదిరోజుల నుంచి చాలా ఇబ్బందులకు గురి చేశాడని తెలిపారు. ఈ క్రమంలో రాజును ఆస్పత్రికి తరలించి మందులు కూడా వాడడం జరుగుతుందని, మతిస్థిమితం సరిగా లేనందున రాజు నెల్లుట్లలోని ఎర్రగుంటలో బుధవారంసాయంత్రం దూకి ఆత్మహత్యకు పాల్పడగా ఉదయం రెండున్నర గంటల ప్రాంతంలో అతని మృతదేహం లభ్యమైందని తెలిపారు. రాజుతండ్రి గట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దామెర గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి

ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 30: మండలంలోని గోపాల్ పూర్ చింతల పల్లిలో సూరారం మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణం మహోత్సవంలో భాగంగా భక్తులు ఘనంగా నిర్వహించారు. గోపాల్‌పూర్ సీతారామాంజనేయ దేవాలయం, సూరారం శ్రీ రాజరాజేశ్వరి ఆలయం బోడగుట్టలో సర్పంచ్ సాంబమూర్తి గౌడ్, గోపాల్‌పూర్‌లో భాస్కరరావు, ఎంపిటిసి యశోధ రాజేశ్వర్‌రావు ఆయా గ్రామాల్లో భక్తులు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యార్థులు భయాన్ని వీడి ఉత్తమ ఫలితాలు సాధించాలి




మల్యాల, ప్రభాత వార్త: పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో భయాన్ని వీడి పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆధార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ అన్నారు. మల్యాల మండలంలోని బలవంతపూర్, తాటిపల్లి, నూకపల్లి, రామన్నపేట, పోతారం, ఒగులాపూర్ గ్రామాలలో గల ప్రభుత్వ జడ్పి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు సుమారు 30వేలు విలువ చేసే పరీక్ష ప్యాడులు, పెన్నులను, మాస్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులు పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలకు దీటుగా మన ఊరు మన బడి తో అధిక నిధులను వెచ్చించి ఎన్నో వసతులు కల్పించి విద్యా వ్యవస్థను పటిష్టపరుస్తుందని, పదవ తరగతి విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరేలా పరీక్షల్లో ప్రతిభ చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్, అశోక్, సాంబయ్య, కోటేశ్వర్, వీరేందర్, సాయి, రాజు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

### - హాజరైనా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ తో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం గురువారం వైభవంగా జరిగింది. కాగా రెడ్డిపల్లి గ్రామంలో కర్ర భగవాన్ రెడ్డి, కర్ర రాజా మల్లారెడ్డి లు, హిమ్మత్ నగర్‌లో నల్లకొండాల్ రెడ్డి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించగా వందలాది భక్తుల నడుమ వేద మంత్రోచ్చారణలతో పండితులు కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. కాగా రెడ్డిపల్లిలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ హాజరై సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నారు. ఆయన వెంట మండల నేతలతో పాటు మండల నేతలు హాజరయ్యారు.

## వీధి వీధిలో సీతారాముల కళ్యాణం

### భక్తి శ్రద్ధలతో కుటుంబాలతో పాల్గొన్న ప్రజలు

### పట్టుబట్టలు తలాంబ్రాలు సమర్పించిన భక్తులు

వరంగల్ ప్రభాతవార్త మార్చి 30: శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ దేవాలయలలో కాలనీల్లో అపార్ట్ మెంట్లల్లో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో కటుంబాలతో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రలు తలంబ్రాలు సమర్పించారు. గురువారం వరంగల్ తూర్పులోని పలు డివిజన్లో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెరుక వాడలోని శివాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకలకు కాలనీ వాసులు కుటుంభ సమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంబాడీ రవీందర్, కారుకూరి కరుణాకర్, శ్రవణ్ స్థానిక కాలానీవాసులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ముట్టడిని విజయంతం చేయండి

భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 30: ఎస్సీ వర్గీకరణకై కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం మండలంలో తాల్లపెల్లి మధుకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ముఖ్య అతిదిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాట్ల వెంకటస్వామి, రేణుగుంట్ల బిక్షపతిలు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ప్రతి పక్షంలో ఉండి అధికారంలోకి వచ్చి వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం ప్రభుత్వం పై వత్తిడి తీసుకు రావాలంటే 31 కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నారపు సురేశ్, సుంచు రమేశ్, మెరుగు బిక్షపతి, మాట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## డైరీ నిర్మాణానికి భూమి పూజ

వేలేరు ప్రభాతవార్త మార్చి 30:



మండల కేంద్రంలోని లోక్యతండాలో డైరీ నిర్మాణానికి భూమి పూజ గురువారం సర్పంచ్ మురావత్ అనురాధ లింగం ఆధ్వర్యంలో చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ముల్కనూర్ మహిళా కో ఆపరేటివ్ డైరీ నిర్వాహన అద్దె భవనంలో జరుగుతుండగా గురువారం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ లలితా రమేశ్, సాంమయ్య, సంక్రు, గ్రామ డైరీ అధ్యక్షులు మురావత్ సుజాత, నిర్వాహకులు అజ్మీర రేష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పీఎమ్ఈజిపి సహకారంతో నూతన టెంట్ హౌజ్ ప్రారంభం

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో నూతన టెంట్ హౌజ్ ఎస్బీఐ పరకాల వారి పీఎమ్ఈజిపి లోన్ ద్వారా ప్రారంభమయింది.మండల కేంద్రంలోని నారగాని రమేష్(రవి) యొక్క దివ్య టెంట్ హౌజ్‌ను శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు,ఎంపిటిసి అప్పం చేరాలు,బీఆర్ఎస్ నడికూడ మండల అద్యక్షుడు దుర్గెట్టి చంద్రమౌళి పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గోనెల హరిమోహన్,ప్రభాకర్‌రావు,నేవరుగొమ్ముల రవిందర్‌రావు,చింతలపల్లి రవిందర్‌రావు,చందర్,నారగాని లక్ష్మినారాయణ,శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఆదివాసీ తెగల సమ్మేళనంను విజయవంతం చేయాలి

**-ఆదివాసీ తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ**

**-కాటారం కూడలిలో గోడ ప్రతుల ఆవిష్కరణ**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త



ఏప్రిల్ 7,8 తేదీలలో కొత్తగూడెంలో నిర్వహించే ఆదివాసీ తెగల సమ్మేళనంకు అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ కోరారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన గోడ ప్రతులను కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆవిష్కరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను అమలు చేయాలని తెలంగాణ ఆదివాసీ తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ అన్నారు. అంతకముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడె కుమార్ ఆదివాసీ, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి మల్లేష్, నాయకపోడ్ సేవా సంఘం డివిజన్ నాయకులు కోట అశోక్, నందు రాజు తదితరులు పాల్గొన్నారు.



## పంటలను పరిశీలించిన అధికారులు

చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని భావుసింగ్‌పల్లి గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించారు. వడగళ్ల వర్షంతో గ్రామానికి చెందిన వందలాది మంది రైతుల పంటలు తీవ్రంగా నష్టపోయారని సర్పంచ్ దామెరబోయిన నారాయణ రావు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, హెచ్ సునీల్, ఏఈఓ సుమంత్ గురువారం పంటలను పరిశీలించి, పంటలు నష్ట పోయిన రైతుల వివరాలను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. నివేదికను రెండు రోజుల్లో ప్రభుత్వానికి అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. వారి వెంట ఉపసర్పంచ్ కిరణ్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న నారాయణ రెడ్డి

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి, బయ్యారం గ్రామాలలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈమేరకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పాడి పంటలు పండి ఈప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం..

**-కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తజనం**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని కాటారంలో గల అభయాంజనేయ స్వామి, గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయాలతో పాటు మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన రామాలయంలో గురువారం కన్నుల పండువగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు నలుమూలల నుండి అశేష భక్తజనం తరలి వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకములు, హోమం, పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవ



విగ్రహాలను మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ కళ్యాణ వేదిక వద్దకు తీసుకు వచ్చారు. కళ్యాణ మహోత్సవానికి శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు బచ్చు లలిత-అశోక్ గుప్తా దంపతులు రూ.32వేలతో కూడిన పంచలోహ శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి విగ్రహాలను, ఉత్సవ మూర్తులకు రూ.10వేల వ్యయంతో తయారు చేసిన మకర తోరణాన్ని కాటారం గ్రామానికి చెందిన దోమల సుజాత-శ్రీనివాస్ దంపతులు బహుకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పలువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తజనులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ తంతును వేదపండితుల సమక్షంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు చీర్ల శ్రావణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, కాటారం, గారెపల్లి గ్రామాల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టిన కొనలేనిది విద్య ఒక్కటే

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

**-గిరిజన గురుకుల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త

ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టిన కొనలేనిది విద్య ఒక్కటేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లను నారాయణ రెడ్డి అందజేశారు. మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో



ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్యాడ్‌లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ..సిఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యకు గొప్ప ప్రాముఖ్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గొప్ప గొప్ప చదువులు చదువుకొని కన్నవారి కలలు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఏప్రిల్ 3నుండి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 10వ తరగతి వార్షిక పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ రాము, గోగు రాజేష్, అనుమాల రమేష్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా రాములోరి కళ్యాణం..


చిట్యాల, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఎంతో వైభవోపేతంగా జరిగాయి. ఆయా గ్రామాలలో దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఇరువురు దంపతులు కన్యదాతలుగా వ్యవహరించి తరించారు. గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములోరి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామాల పురవీధుల గుండా ఊరేగింపులు నిర్వహించారు. మండలంలోని చల్లగరిగ, జూకల్, చిట్యాల, గుంటూరుపల్లి, వెంకట్రావుపల్లి(సి), నవాబుపేట, జడల్‌పేట,



గోపాలపురం, ఒడితల, నైన్‌పాక, గిద్ద ముత్తారం, చింతకుంట రామయ్యపల్లి, చింతలపల్లి పలు గ్రామాలలో సీతారాముల కళ్యాణ వేడుకలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్‌ఫండ్



*రాయపర్తి, మార్చి 30, ప్రభాతవార్త*

పేద ప్రజల ఆరోగ్యానికి ఎండగా సీఎం రిలీఫ్‌ఫండ్ నిలుస్తుందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ండ్ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, సర్పంచ్‌లు లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, కొమ్ము రాజు, బద్దం రంగారెడ్డి, బెల్లం యాదగిరి, చందు లింగన్న, తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్‌ఫండ్

*రాయపర్తి, మార్చి 30, ప్రభాతవార్త*



పేద ప్రజల ఆరోగ్యానికి ఎండగా సీఎం రిలీఫ్‌ఫండ్ నిలుస్తుందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ండ్ నిరుపేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, సర్పంచ్‌లు లేతాకుల సుమతియాదవరెడ్డి, గాదె హేమలత, రవీందర్‌రెడ్డి, గుగులోతు రవినాయక్, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, కొమ్ము రాజు, బద్దం రంగారెడ్డి, బెల్లం యాదగిరి, చందు లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ వినీత్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుక్రవారం పర్ణశాల పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వినీత్ .జీ గురువారం సాయంత్రం పరిశీలించారు. పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చిన జిల్లా ఎస్పీ, ఓఎస్‌డీ పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని, అనంతరం గవర్నర్ పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న బందోబస్తుపై భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్‌లు సమీక్షించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్, పలువురు పోలీసు సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

*సారపాక ప్రభాతవార్త:*

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల క్షేత్రంలో గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం బూర్గంపహాడ్ మండల మున్నూరుకాపు ఆధ్వర్యంలో సారపాకలో ఏర్పాటు చేసిన మహా అన్నదానాన్ని ఖమ్మం ఎంపి వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా సంఘ నాయకులు ఎంపికి ఘనంగా స్వాగతం పలికారు.

## అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం

*చర్ల ప్రభాతవార్త:*

జగధాబి రాముని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పాతచర్లలోని శ్రీ భక్తాంజనేయ ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేద పండితుల మంత్రాత్సోరణ మధ్య మధ్యాహ్నం పన్నెండు గంటలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టు పక్క గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తాంజనేయ స్వామి గుడి పున: ప్రతిష్ఠాపన అనంతరం తొలిసారి జరిగిన కళ్యాణం వీశేషంగా జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని ఆర్.కొత్తగూడెం, పెదముసిలేరు, మొగళ్లపల్లి గ్రామాలలో రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చర్లలోని మెయిన్ సెంటర్ రఘు సినిమాహాల్ సెంటర్‌లో భక్తులకు పానకం, పులిహోర పంపిణీ చేశారు. వాణి విద్యానికేతన్ సెంటర్ వెలసిన రామాలయంలో కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సిపిఎల్ విజేత దుమ్ముగూడెం

### -రన్నరప్‌గా సిసిప చర్ల

*చర్ల ప్రభాతవార్త:*

చర్లలోని గడింకోట క్రీడా మైదానంలో గత పదిహేను రోజులగా సాగిన నాలుగు మండలాల క్రికెట్ పోటీలు గురువారం ముగిసాయి. చర్ల సీసీప దుమ్ముగూడెం జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సిసిప జట్టుపై దుమ్ముగూడెం జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన దుమ్ముగూడెం జట్టుకు రూ.30వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన సీసీప జట్టుకు రూ.20వేల నగదును షీల్డ్‌ను అందజేశారు. విన్నర్స్‌కి, రన్నర్స్ టీమ్‌కి ప్రైజ్ మణీ దుమ్ముగూడెం మండలానికి చెందిన డిఈ కొర్సా నర్సింహారావు నగదును అందించగా విన్నర్స, రన్నర్స టీమ్స్‌కి షీల్డ్స్‌ను బొజ్జా నాగేంద్ర జ్ఞాపకార్థం వారి కుమారులు బొజ్జ సాయిప్రశాంత్, సాయి ప్రణయ్‌లు వితరణ అందించారు. ఈ టోర్నీ విజయవంతానికి నిర్వాహక కమిటీ సభ్యులు కాకి అనిల్, ఆలం ఈశ్వర్, బోళ్ల వినోద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



శ్రీ ంా వ ు న ం వ వి ు సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి, ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణ అనంతరం ఆలయ కమిటీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000 మంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో వాసవి క్లబ్‌లు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 30 ప్రభాతవార్త :*



సమాజసేవలో వాసవిక్లబ్‌లు ఉండడం అభినందనీయం అని వాసవిక్లబ్స్ డిస్ట్రిక్ట్ రీజియన్ చైర్మన్ డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల అన్నారు. వాసవిక్లబ్ ప్రతాపరుద్రక్లబ్ అధ్యక్షులు లెఫ్టినెంట్ రాజశేఖరం అధ్యక్షతన గోపాలపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రీజియన్ చైర్మన్ అవగాహన పర్యటనలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను,




టీచర్లను సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని, కోవిడ్ అనంతరం డిజిటల్ సాధనాల వాడకం పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చదువుతోపాటు నైపుణ్యాలు పెంచుకోవాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, లక్ష్యం దిశగా అడుగులు వేయాలని అన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా రూ.6వేల విలువైన బ్యాగ్‌లను, నోట్‌పుస్తకాలు, స్టేషనరీలను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి తేరాల రమేష్‌బాబు, కోశాధికారి ఉప్పుల శివకుమార్, సత్యనారాయణరావు, ధారా సీతారాములు, బొడ్ల మోహన్, పంపాటి వెంకటనరసింహం శ్రీనివాస్, గుండా విశ్వనాథ్, ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ సుచరిత, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలు

*పర్వతగిరి, మార్చి 30, ప్రభాతవార్త*

అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం పర్వతగిరి గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో పాల్గొన్న పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపిటిసి మాలడుగుల రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగుకుమార్, వార్డు సభ్యులు అక్కల రేణుక, నాగుల బాబు, కంటెం ఏకాంతం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం







**నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ రజినిగుప్తాల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ వేడుక మహోత్సవంలో పాల్గొని వివాహవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవిశ్‌మీశ్రా, బొద్దుల దివాకర్, త్రివేణి, కాలకోట వెంకటేశ్వరరావు, పాణికుమార్, శీతల్, దోమకుంట్ల సుమతి తదితరులు పాల్గొన్నారు. శ్రీరామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు నర్సంపేట పట్టణంలోని పలు దేవాలయాల్లో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆయా కుల సంఘాల వేదికల్లో అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు.

**13వ వార్డులో....**

మాదన్నపేట రోడ్డు నందు రామాలయం గుడిలో సీతారాముల కళ్యాణమహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పట్టువస్త్రాలను నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, కార్యదర్శి కొంపల్లి రాజు, కల్వచర్ల రామాంజనేయ, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, తక్కర్లపల్లి ఉమా తదితరులు పాల్గొన్నారు. కల్కి భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో రామాలయం టెంపుల వద్ద సీతారాముల కళ్యాణోత్సవానికి వచ్చిన శక్తులకు భగవాన్ భక్తులు జనగాం చంద్రమౌళి, తీర్ధప్రసాదాలు పంపిణి చేసి ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ వాసులు రామగోని సుధాకర్, దూపటి మనోహర్, నాగమల్ల నరసింహస్వామి, నూకల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండలంలోని నాచినపల్లి, కేశవపురం, తిమ్మంపేట, చలపర్తి గ్రామాలలో సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని నాచినపల్లి గ్రామంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు వేడుకలను సక్రమంగా నిర్వహించినందుకు అభినందించారు. కేశవపురం గ్రామంలో కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్ నాచినపల్లి కళ్యాణ వేడుకల్లో పాల్గొని ఆలయ ప్రధాన ద్వారానికి దాతగా బహూకరిస్తారని నిర్వాహకులతో చెప్పారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కాగా మండల కేంద్రంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిమ్మంపేట లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్ పెండ్యాల మమత రాజు, ఎంపిటిసి మమత మోహన్, ఉపసరంచ్ జంగారాజిరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, అంద్ర సమ్మిరెడ్డి, బొమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, మోడెం విద్యాసాగర్, తోకల మంజుల నర్సింహారెడ్డి, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, నరేష్, సొడారపు బాలయ్య, రమేష్, యాదగిరి సుధాకర్, కామిశెట్టి ప్రశాంత్, రవికుమార్, రవి, పూజారులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణానికి హాజరై కళ్యాణాన్ని వీక్షించిన నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, జడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం, కొమ్ము రాజేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...**

మండలకేంద్రంలో సీతారామచంద్రస్వామి ఆలయం, ధర్మారావుపేట, బుదరావుపేట, రంగాపురం, మంగళవారిపేట, అశోక్‌నగర్ గ్రామాల్లో సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు.




## ఆత్మీయ సమ్మేళన సమావేశంను విజయవంతం చేయాలి

–చెన్నారావుపేట సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి



**చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండల అమీనాబాద్ గ్రామ క్లస్టర్‌లో నేడు మార్చి 31న శుక్రవారం ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. చెన్నారావుపేట సొసైటి చైర్మన్, ఖాదర్‌పేట గ్రామ క్లస్టర్ ఇంచార్జి ముద్దసాని సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమీనాబాద్ గ్రామంలోని రైతు వేదిక సమీపంలో నేడు ఉదయం 10 గంటలకు జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అమీనాబాద్ క్లస్టర్ పరిధిలోని ఖాదర్‌పేట, అమీనాబాద్, పత్తినాయక్‌తండా, లింగగిరి, తోపనగడ్డతండా, బాపునగర్, కందిగడ్డతండా, శంకరంతండా, గొల్లపల్లి, గొల్లబామతండా, సూర్యపేటతండ, గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, నాయకులు, పెంతల బుచ్చిరెడ్డి, అరిగెల మల్లయ్య, గూడ మల్లయ్య, సెంచు నాగరాజు, సిండిరెడ్డి, రవి, కూస రాజు, అరిగెల కుమారస్వామి, దొడ్డ సాంబయ్య, నల్ల అశోక్, గూడ మంజుల, సర్వ రమ, అనుముల యశోద, మేడిద రమ తదితరులు పాల్గొన్నారు.


## కన్నుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు

**చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త**

శ్రీరామ నవమి వేడుకలు మండలంలో గురువారం గనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణ వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో కొనసాగాయి. ఇందుకు ఉదయం నుండే ఆయా గ్రామాల్లో దేవాలయాల వద్ద భక్తుల సౌకర్యార్ధం తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే సాంప్రదాయ బద్దంగా సీతారాముల వేడుకలు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక సిద్దేశ్వరాలయంలో శివపార్వతుల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. వచ్చిన శివసత్తులంతా శివకళ్యాణాన్ని తొలగించి దైవ దర్శనం చేసుకున్నారు. స్వామివారి తలంబ్రాలను హత్తుకొని స్మరించుకున్నారు. అలాగే స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి బిక్షపతి, గణేష్, సాయిలు, ఆధ్వర్యంలో కళ్యాణం, నిర్వహించారు. అలాగే స్వామివారి దంపతుల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఇందులో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**అక్కల్‌చెడలో....**

అక్కల్‌చెడ గ్రామంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ వేడుకలు వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు హరికృష్ణ, సతీష్, రాజు, బానుప్రసాద్, మహిళలు, రాధ, సరస్వతి, కవిత, సరోజన, గీత, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త**

మండలంలోని బొల్లికొండలోని సీతారామంజనేయ ఆలయానికి వెళ్లే మార్గానికి నూతన బీటీ రోడ్డుపనులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా బిటీ రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నేడు గ్రామస్తులు ఇచ్చిన హామీ మేరకు బొల్లికొండ గుట్ట దగ్గర నుండి నంధ్యతండా వరకు రూ.2కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను సూచించారు.

## పత్సం మొగిళయ్యకు పరామర్శ


**దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన పత్సం మొగిళయ్య అనారోగ్యానికి గురికాగా గురువారం దుగ్గొండి మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి పత్సం మొగిళయ్యను పరామర్శించారు. కిడ్ని సంబందిత వ్యాదితో బాదపడుతుండగా కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అవసరమైన చికిత్స కోసం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని నర్సింహారెడ్డి తెలిపారు.

## రాములోరి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే

**నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త**



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం భద్రాద్రి రాములోరి సన్నిధిలో గడిపారు. భద్రాచలంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా మాధవరెడ్డి తన కుమారుడు అవియుక్తరెడ్డితో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# కబ్జా కోరల్లో జవహర్‌నగర్ గుడికుంట భూమి

**గుడికుంట భూమి మొత్తం విస్తీర్ణం ఎంత ?**
**ఎఫ్‌టిఎల్ అంటే కేవలం 16 ఎకరాలు మాత్రమే**
**కుంటకు చెందిన మిగతా 17 ఎకరాల సంగతేమిటి ?**
**మొత్తం 39 ఎకరాలకు హద్దులు ఏర్పాటు చేయాలి**
**ఐబి, రెవెన్యూ అధికారుల్లో సమన్వయం లోపిస్తే అనుమానాలు**





**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ శివారులో ఉన్న గుడికుంట భూమిని ఐబి అధికారులు, రెవెన్యూ అధికారులు కాపాడేనా అనే అనుమానాలు వస్తున్నాయి. రెండు శాఖలతో లింక్ అయి ఉన్న ఈ భూ వ్యవహారాన్ని నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఉంటూ కబ్జా కాకుండా భూమిని కాపాడాల్సి ఉంది. అయితే ఈ భూ వ్యవహారంలో ఓ శాఖకు చెందిన అధికారి మాత్రం అక్రమార్కుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి కొమ్ముకాస్తున్నట్లుగా తెలుస్తుంది. ఈ భూ వ్యవహారంలో భూమిని తాను కొనుగోలు చేశానని, హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తి వచ్చి ఆ భూమిలో బోరు వేసేందుకు, పనులు చేసేందుకు యత్నించగా కొంత మంది రైతులు దానిని అడ్డుకున్నారు. ఈ వ్యవహారంలో అటు రైతులు, ఇటు భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి మధ్య గొడవలు జరిగాయి. ఈ విషయంపై కొంత మంది వ్యక్తుల నుండి రెవెన్యూ అధికారులకు, నీటిపారుదల శాఖల అధికారులకు ఫిర్యాదులందాయి. దీనితో స్పందించిన ఐబి, రెవెన్యూ అధికారులు ఈ నెల 28న గుడికుంట చెరువు వద్దకు చేరుకొని రైతులతో, భూమి కొనుగోలు చేశానని పేర్కొంటున్న వ్యక్తితో మాట్లాడి ఎవరు కూడా ఈ భూమిలో పనులు చేయవద్దని పేర్కొన్నారు. తాము సర్వే జరిపి చెరువుకు ఎఫ్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేస్తామని వారు చెప్పి అక్కడి నుండి వెళ్లి పోయారు. అయితే జవహర్ నగర్ గుడికుంట భూమి ఎంత ?, కుంట ఏర్పాటు సమయంలో ఎంత భూమిని ఐబి అధికారులు రైతుల నుండి తీసుకున్నారు ? అనే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు ఫోకస్ చేయాల్సి ఉంది. మొత్తం గుడికుంటకు కావాల్సిన భూమిని రైతుల నుండి ఐబి అధికారులు జనరల్ ల్యాండ్ అక్విజేషన్ కింద 39 ఎకరాల 30 గుంటలు తీసుకున్నట్లు తెలిసింది. ఈ భూమికి ఐబి అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి మొత్తానికి బౌండరీలు పాతి భూమిని కాపాడాల్సి ఉంది. లేనట్లయితే తాము ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయకట్టు రైతులు, గ్రామస్థులు పేర్కొంటున్నారు.

### ఎఫ్‌టిఎల్ 16 ఎకరాలే, మిగతా 17 ఎకరాల సంగతేంటి ?

ఐబి అధికారుల లెక్కల ప్రకారం గుడికుంట భూమి మొత్తం 39 ఎకరాల 30 గుంటలు కాగా, ఎఫ్‌టిఎల్ లో సుమారు 16 ఎకరాలు మాత్రమే ఉన్నట్లుగా తెలుస్తుండగా, మిగతా 17 ఎకరాల సంగతేంటి ? అనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల మధ్య సయోధ్యతో సర్వే జరిపి, కుంట నిర్మాణ సమయంలో ఐబి అధికారులు తీసుకున్న మొత్తం గుడికుంట భూమిని గుర్తించి బౌండరీలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, కేవలం ఎఫ్‌టిఎల్ కు మాత్రమే హద్దులు ఏర్పాటు చేసి అక్రమార్కుడికి కొమ్ముకాసే ప్రయత్నంలో ఓ అధికారి ఉన్నట్లు తెలుస్తుంది. అయితే అధికారులు మాత్రం గుడికుంట ఎఫ్‌టిఎల్ కు మాత్రమే హద్దులు ఏర్పాటు చేస్తామని అనడం విడ్డూరంగా ఉంది. లేకుంటే రైతులు కబ్జా అయినట్లు పేర్కొంటున్న భూమికి సంబంధించిన సర్వే నెంబర్ పై మాత్రమే జీపీఎస్ సర్వే జరుపుతామని రెవెన్యూ అధికారులు అనడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎఫ్‌టిఎల్ అంటే కేవలం మత్తడి లెవల్‌కు మాత్రమే తీసుకొని సర్వే చేసి అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ చూపి సర్వే జరిపించి 39 ఎకరాల 30 గుంటల గుడికుంట భూమిని కబ్జాకు ప్రయత్నించే వ్యక్తుల నుండి కాపాడాలని పలువురు పేర్కొంటున్నారు. ఆ దిశగా అటు రెవెన్యూ, ఇటు ఐబి అధికారులను ఆదేశించి ఖచ్చితమైన సర్వే జరిపించాలని, బౌండరీలను ఏర్పాటు చేయించాలని ఆయకట్టు రైతులు జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

### సర్వే జరిపే సమయంలో టిఫెన్ అవసరం లేదా ?

భూ కొలతలు చేసే సమయంలో ఖచ్చితంగా టిఫెన్ ఆధార ంగా సర్వే చేయాల్సి ఉండగా, వెంకటాపూర్ మండల సర్వేయర్ మాత్రం టిఫెన్ తీసుకురానట్లుగా తెలిసింది. టిఫెన్ లేదని, దొరకడం లేదని దాటవేసే ధోరణిని ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుంది. కేవలం జీపిఎస్ సర్వే చేస్తే ఖచ్చితమైన కొలతలు ఎలా గుర్తిస్తారని కొంత మంది రైతులు ప్రశ్నించినట్లు సమాచారం. తిరిగి ఏప్రిల్ 1 వ తేదీ (శనివారం) గుడికుంట కు చెందిన ఐబి భూములకు సర్వే జరిపేందుకు తేదీని ఖరారు చేశారు. అయితే సంబంధిత అధికారులు మాత్రం టిఫెన్ వెంట తీసుకొని సర్వే జరిపితేనే ఖచ్చితమైన లెక్కల ప్రకారం భూమిని గుర్తించే అవకాశం ఉంటుంది.

### గుడికుంట సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేయాలి

మాజీ సర్పంచ్ చాతరాజు శ్రీనివాస్

గుడికుంటకు చెందిన భూమిని మొత్తం సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేయాలని జవహర్ నగర్ గ్రామ సర్పంచ్ చాతరాజు శ్రీనివాస్ తెలిపారు. కుంట కోసం గ్రామానికి చెందిన రైతులు భూములను ఇచ్చారని, ఇప్పుడు ఆ భూములను కొంత మంది అక్రమంగా కబ్జా చేసి కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. గుడికుంట చెరువు నిర్మాణ సమయంలో రైతుల నుండి తీసుకున్న భూమి మొత్తాన్ని టిఫెన్ ద్వారా సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.

## బండారుపల్లిలో ఉపాధ్యాయులకు సన్మానం

**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :**



ములుగు మండలంలోని బండారువల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో సన్మానించారు. 5 వ తరగతి విద్యార్థులు అభిరాం, సిద్దార్థులు 1వ తరగతి నండి 5వ తరగతి వరకు ఈ పాఠశాలలోనే చదువుకున్నారు. తమపిల్లలకు ఎంతో శ్రమకోర్చి బోధన చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మార్త పాపయ్య, ఉపాధ్యాయులు తోడుపునూరి కిశోర్, డోలి ప్రశాంత్, ఉప్పునూతుల శంకర్, అంగన్ వాడీ టీచర్ కవిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లి జంగ రాధికకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

హెచ్.ఎం ఎస్. వీరెందర్



**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ అన్నారు. జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, పెన్నులు అందజేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. రవీందర్, హమీద్, బి. సుధాకర్, బి. వీరభద్రయ్య, కె. అరుణ కుమారి, ఎల్. విజయ, మహేందర్, ఇ. మల్లయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.


# ములుగు వార్త

## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలంలోని పసర రామాలయ ప్రాంగణంలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించిన ఆలయ అర్చకులు డింగిరి రంగాచార్యులు, పసర ఎస్సై సిహెచ్.కర్ణాకర్‌రావు దంపతులు, కడారి సమ్మిరెడ్డి దంపతులు, అనిశెట్టి సందీప్ దంపతులు, కన్యాదాన ఫలసిద్ధి చేసి ప్రజలందరికీ ఆ కన్యాదాన భాగాన్ని అందజేశారు. ర అంటే కష్టం మ అంటే హరణం ఈ కలియుగంలో కష్టాలు తొలిగి సుఖాలు పొందడానికి రామ మంత్రమే తారక మంత్రఅని డింగిరి రంగాచార్యులు తెలియజేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అనిశెట్టి రామకృష్ణ, పసర గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్దబోయిన రాము, ఉప సర్పంచ్ బద్దం లింగారెడ్డి, తక్కలపల్లి దేవేందర్‌రావు, ఏనుగు రవీందర్‌రెడ్డి, సాంబశివరెడ్డి, బైరి మహేందర్‌రెడ్డి, యస వీరారెడ్డి, ఋద్ర సురేందర్ గౌడ్, యస సత్తిరెడ్డి, జక్కు రణదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాటలకే పరిమితమైన విద్యుత్ శాఖ అధికారుల పనితీరు



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మండలంలోని రమణక్కపేట గ్రామం, విజయరావు పేట కాలనీలో సింగిల్ ఫేస్ కరెంట్ తీగలను కట్ చేసి తీసుకెళ్లిన లైన్ మ్యాన్‌పై దళిత వాడలో విద్యుత్ తీగలు తొలగించడంలో ఆంతర్యం ఏంటి..? అని ప్రభాతవార్త పత్రికలో ఫిబ్రవరి 05వ తేదిన ప్రచురించిన కథనపై తూతు మంత్రంగా స్పందించి రెండు రోజులు హడావిడి చేసి కట్ చేసి తీసుకెళ్లిన విద్యుత్తు తీగను తీసుకువచ్చి బాధితుల ఇంటి వద్ద పెట్టి మరుసటి రోజు వచ్చి విద్యుత్ సరఫరా కొరకు కనెక్షన్ ఇస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెప్పి వెళ్లి రెండు నెలలు పూర్తికావస్తున్న కూడా దళితులకు ఇంతవరకు కరెంటు సరఫరా ఇవ్వలేదు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ విధులలో చేరినప్పటినుండి పలుమార్లు సమస్య పరిష్కరించమని కోరగా రేపు వచ్చి చేస్తారు, మాపు వచ్చి చేస్తారని మాటలు చెప్పడం వరకే తప్ప ఇంతవరకు సమస్యను పరిష్కరించిన పాపాన పోలేదు. దళితులు అవ్వడమే వారు చేసుకున్న పాపమా..? లేదా గట్టిగ అడిగే వారు లేక సమస్య పరిష్కరించడం లేదా..? దళితులపై చిన్న చూపు చూస్తున్న ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించని యెడల జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

## రాములోరి కళ్యాణానికి హాజరైన బిజెపి నాయకులు

**ములుగు, మార్చి 30, ప్రభాతవార్త :** శ్రీరామ నవమి సందర్భంగా ములుగు, గోవిందరావుపేట మండలాల్లో సీతారాముల కళ్యాణం గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ రెండు మండలాల్లో జరిగిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిజెపి నాయకులు, పాలసీ అండ్ రీసెర్చ్ తెలంగాణ ఇంచార్జీ భుక్య రాజు నాయక్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ్ణాన్ని తిలకించి భక్తులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

# కమనీయం రాములోని కళ్యాణం

**-హాజరైన ఎమ్మెల్సీ**

**కడియంశ్రీహరి**

*స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి30 ప్రభాతవార్త :* శ్రీరామనవమిని పురస్కరించుకుని గురువారం స్టేషన్‌ఘన్‌ఫూర్ మండలపరిధిలోని పలు గ్రామాలలో శ్రీసీతారాముల కళ్యాణం మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని తాటికొండ గ్రామంలోని రామాలయంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో రాములోరి కళ్యాణానికి గ్రామసర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి స్వామివారికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కళ్యాణానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్దార్ సర్వాయిపాపన్న గడికోటనుంచి రామాలయం వరకు బీటీరోడ్డు మంజూరు కొరకు కృషిచేస్తానని



ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్‌కేంద్రంలోని శ్రీ తిరుమలనాథస్వామి దేవాలయంలో ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకకోట రంగాచారి ఆధ్వర్యంలో భక్తుల జయ జయ ధ్వానాల మధ్య మేళతాళలతో పూజారులు వేదమంత్రాల నడుమ భద్రాచలంలో సీతారాముల కళ్యాణం మాదిరిగా రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న, చైర్మన్ మ్యాకల మల్లేశం, ఉపసర్పంచ్ మారపాక రాములు, భక్తులు చాడ రాజ్‌కుమార్, ఐలోని సుధాకర్, తెల్లాకుల రామకృష్ణ, మహంకాళి రవీందర్, యాద శ్రీనివాస్, కుంభ నరేందర్, సరాబు ఆంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 30:* మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయాల్లో శ్రీరామ నవమి సంథర్బంగా సీతారాముల కళ్యాణ మహోత్స వం ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని వంగర గ్రామంలో కైలాస కళ్యాణి వేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్స వంకు చుట్టూ నాలుగు గ్రామల నుండి భక్తులు పాల్గొని తలబ్రాలు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలు బ్రహ్మశ్రీ అంజన్న శర్మ లింగరాజు పండిట్ శాస్త్ర ఉత్సా హంగా కార్యక్రమాలు నిర్వహించగా మాజీ ప్రధాని కుటుంబ సబ్యులు పివి సంధ్యా మదన్‌మోహన్, పివి.రజిత కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయితి ముల్కనూర్ లోని కొత్త శివాలయంలో కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా మహిళలు యువతి యువకులు ప్రజాప్రతి నిధులు పాల్గొని అనంతరం రాములవారి ప్రసాదంగా సహపంక్తి భోజనాలు నిర్వహించారు.



# తూర్పులో శ్రీసీతారామస్మరణలతో మారుమోగిన ఆలయాలు



**-అంగరంగ వైభవంగా శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవాలు**

**- పట్టుచీరలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు**

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:* శ్రీరామనవమిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని శ్రీసీతారామంజనేయస్వామి అంజనేయస్వామి ఆలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తూర్పులోని సీతారామస్వామి, అంజనేయస్వామి నగరంలోని కొత్తవాడ, మండిబజార్, ఎల్లంబజార్, ఎస్ఎస్‌కే సమాజ్, పిన్నవారి వీధి, కాశిబుగ్గ, కరీమాబాద్, శ ం బ ు ని ేప ట ర ం గ సా ం యు ేప ట , , పుప్పలగుట్ట శివనగర్, చింతల్, దూపకుంట, లేబర్‌కాలనీ ఇంకా పలుచోఎట్ల స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడంతో పాటు స్వామి



వారి ఆలయాలు, కళ్యాణ పంటపాలు వాటి పరిసరాలను వివిధ రకాల పూలు, మామిడి ఆకుల తోరణాలు, పండ్లు కూరగాయాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్స వంలో వేలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛరణాలు మంగళ వాయిద్యాల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



ఆలయాలలో వైభవోపేతంగా జరిగినటువంటి శ్రీసీతారాముల కళ్యాణ మహోత్స వాలకు ఆధ్యాత్మికతకు, ప్రజాసేవకే అంకితమైన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వాలకు మంటపాలకు ఉడతా భక్తిగా సహాయాన్ని అందించడమే కాకుండా నియోజకవర్గంలోని పలు ఆలయాలను దర్శించుకొని శ్రీ సీతారాముల కళా ్యణ మహోత్స వాలలో పాల్గొని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారాములకు ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు స్వయంగా పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలు, సమర్పించారు. సీతమ్మ వారికి ప్రత్యేకంగా ఎమ్మెల్యే సతీమణి వాణి పట్టు చీరలను స్వయంగా అందజేయడం విశేషం, ఈ కళ్యాణ మహోత్స వానికి పలువురు అధికార, అనాధికార ప్రముఖులు సీతారాముల కళ్యాణానికి హాజరయ్యారు. కళ్యాణ అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే నరేందర్ వాణి పుణ్య దంపతులకు ఆశీర్వచనాలు అందించి పానకం, ప్రసాదంతో పాటు తలంబ్రాలు అందజేశారు. అనంతరం మార్వడీ సమాజ్, కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో నగరంలోని పురవీధులలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి పల్లకి సేవ, శోభయాత్రలో ఎమ్మెల్యే నరేందర్ పాల్గొని భక్తులను ఉత్సా హపరిచారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, గందె కల్పనన నవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్, ఆకుతోట తేజస్విని శిరీష్, కావటి కవిత, భోగి సువర్ణ, సురేష్, వస్కుల బాబు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, నీలం రాజ్‌కిషోర్, అర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు డివిజన్ల అధ్యక్షులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మా భూములు మాకే సొంతం కావాలి



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 30:**

మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తుల సంఘానకి చెందిన భూములను కొందరి స్వార్థం కోసం అమ్మాలని చూస్తుంటే ఊరుకునేది లేదని గౌడ సంఘం మహిళలు తేల్చి చెప్పారు. గురువారం గౌడ సంఘం మహిళల ఆద్వర్యంలో ఆంధోళన కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపెల్లి గ్రామానికి చెందిన 57,58,59 సర్వేనంబర్లకు చెందిన ఏడు ఎకరాల స్థలం ఉందని తెలిపారు. గౌడ సంఘాల సభ్యులు కొందరు స్వార్థపరులు 59 సర్వే నంబర్లోని మూడెకరాల భూమిని హన్మకొండ జిల్లాకు చెందిన శభగమనం డెవలపర్స్ కంపెనీ వారికి అమ్మకానికి 40లక్షలకు అడ్వాన్సు తీసుకున్నారు. శభగమనం డెవలపర్స్ కంపెనీ వారు సంత్సరం గడుస్తున్నా ఇప్పటికీ మొత్తం డబ్బులు చెల్లించడం లేదని ఈ కాలంలో సంఘ సభ్యులు ఎన్నోరకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అవసరానిక భూమిని అమ్ముకుంటే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం భాదాకరం అని అత్యవసర సమయాల్లో పుస్తెలు తాకట్టు పెట్టుకోవాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇదే అదనుగా సంఘంలోని కొందరు సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారని ఈ కారణంగా గ్రామంలో విక్రయించిన స్థలంలో గుడిసెలు వేసి వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌందర్య, మానస, సరోజన, కలవ్వ, లత, రమాదేవి, శ్రీలత, మదురవ్వ, కళావతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## సీకేఎం కళాశాలలో వైభవంగా చైతన్యోత్సవం

### పాల్గొన్న కేయూ వైస్ ఛాన్సలర్, ప్రముఖులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:




అప్పట్లోనే ప్రపంచానికి అవసరమైనవి రెండు ఒకటి విద్య రెండవది వైద్యం అని భావించిన చందా కాంతయ్య మెమోరియల్ సీకేఎం వ్యవస్థాపకులు ఆ రెండిటిని ఆలోచనే కాకుండా ఆచరణలో పెట్టి గత కొన్ని సంవత్సరాలుగా ఎందరికో ఉచిత విద్య వైద్య సేవలను అందిస్తూ ఈ రెండు రంగాలలో తెలంగాణకే తలమానికంగా ఎందరో మహానుభావులను తయారు చేసి ఒరుగల్లును ప్రపంచ స్థాయిలో నిలిపిన కళాశాల సీకేఎం అని గర్వంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా బుదవారం జరిగిన సికేఎం కళాశాలలో చైతన్య ఉత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రచయిత మిట్టపల్లి సురేందర్, కాకతీయ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ తాటికొండ రమేష్, చందా విజయ్‌కుమార్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికెఎం మట్టిలోనే త్యాగం ఉందని చదువు కేవలం తరగతి గదిలోనే నేర్చుకుంటామని కానీ సమాజాన్ని మేలు కొలిపే విధంగా అధ్యయనం చేసినప్పుడే నిజమైన జ్ఞానం ప్రతి ఒక్కరికి లభిస్తుందని ఈ కళాశాలకు రావటం చాలా ఆనందంగా ఉందని ఈ మట్టి నుండి ప్రపంచ ఖ్యాతి వహించిన తెలంగాణ జాతిపిత ప్రొఫేసర్ జయశంకర్‌సార్, వరవరరావు లాంటి మహోన్నతమైన వ్యక్తులు కళాశాలకు అధ్యాపకులుగా వారు అందించిన సేవలు చిరస్మరణీయమని వారి అడుగులు పడిన చోట మీరు చదవడం మీ అందరి అదృష్టమని ఇంత గొప్ప కళాశాలకి మళ్ళి మళ్లీ రావాలసిన బాధ్యత మాపై ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు విచ్చేసిన ముఖ్య అతిథుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందించిన అనంతరం ఎన్సిసి ప్రజంటేషన్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రజెంటేషన్స్, గేమ్స్, కల్చరల్ ప్రోగ్రామ్స్‌లు నిర్వహించడంతో పాటు విచ్చేసిన ముఖ్య అతిథులను, ప్రముఖులకు పూల మొక్కలను అందించి శాలువాలతో ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డా.సుధాకర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు చందా శ్రీకాంత్, ఎన్సీసి ఆఫీసర్ కెప్టెన్ డా.పి.సతీష్‌కుమార్, సూపరిండెంట్ శ్రీనివాస్, లైబ్రేరియన్ అనిల్‌కుమార్, కల్చరల్ కోఆర్డినేటర్ అరుణ, సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**వేలేరు ప్రభాతవార్త మార్చి 30:**



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రబెల్లిలో హెచ్‌ఎం ఏ.మాధవి ఆద్వర్యవలో విద్యార్థులకు ఎస్సై డి.హరిత సైబర్ నేరాలపై ఆవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిత మాట్లాడుతూ కంప్యూటర్ టెక్నాలజిని ఉపయోగించి చూసే ఆర్థిక, భద్ర థతదితర నేరాలను సైబర్ నేరాలంటారని, ఇంటువంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగివుండి మీరు మోసానికి గురికాకుండా ఉండడంతోపాటు సమాజాన్ని జాగృతం చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 24 గంటల లోపు 1930 కు డయల్ చేస్తే మోసపోకుండా సహాయం ఆందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ కవితా రాజ్ కుమార్, ఉపసర్పచ్ అల్లం సతీష్, సభ్యులు చిలుక బాస్కర్, ఎచ్‌సెంసి చైర్మన్ రమాదేవి, సిఆర్పి మొగిలిచెర్లశ్రీనివాస్, పోలీసు సిబ్బంది సునిల్, సుయన్, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం

**వేలేరు ప్రభాతవిర్త మార్చి 30:**



గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత అన్నారు. మండల కేంద్రలో మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు ఆధ్వర్యంవలో ఏర్పుటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పల్లా రాజేవ్వర్ రెడ్డి సహకారంతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండలం లోని వేములపల్లి వుండి కన్నారం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి 4.26 కోట్లు, బండతండా (మాటుతండా) నుండి ఎర్రబెల్లి వరకు 1.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అయా గ్రామాలకు బీటీరోడ్డు నిర్మణానికి మొత్తం 5.36 కోట్లు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రుజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ సంపత్, కోఆప్షన్ సభ్యులు జానీ, సర్పంచ్‌లు మ్యాక రవీం దర్, రాంచందర్, మండల సమన్వయ కర్త రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ భూమి పూజకు ఆహ్వానం పలికిన కమిటీ

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్ దేశాయిపేటలో ఈ నెల 31న జరిగే పెద్దమ్మతల్లి ఆలయ భూమి పూజకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ ముదిరాజ్ అర్బన్ జిల్లా అధ్యక్షులు బయ్యాస్వామి, ముఖ్య అతిథులుగా విచ్చేయవలసిందిగా దేశాయిపేట ముదిరాజ్ ఉత్సవ కమిటి సభ్యులు తౌటి శ్రీనివాస్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి భూమి పూజకు సంబందించిన ఆహ్వాన పత్రికను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు శిరీష్ శ్రీమాన్, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంగినేని సారయ్య, ఉపాధ్యక్షులు తౌటి శ్రీనివాస్, సెక్రటరీ సదానందం, కోశాధికారి విప్పరాజన్‌బాబు, ఆర్గనైజర్ తౌటి రాజేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి రోజున గ్రంధాలు ప్రదర్శన

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 30:**

మండలంలోని సూరారం వల్బాపూర్ తదతర గ్రామాల్లో సదానిరంజన్ సిద్దాంతి ఆధ్వర్యంలో వంద రకాల త్రైత సిద్దాంత గ్రంధాలు భతవద్గీత ప్రచారం చేసే భక్తులకు గ్రంధాలు అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా సదానిరంజన్ సిద్దాంతి మాట్లాడుతూ జన్మలు లేని వాడై దేవునిలోకి ఐక్యం కావడమని శ్రీరాములోని గొప్పతనం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోద సేవాసమితి ఇంధూ జ్ఞాన వేదిక కమిటి అధ్యక్షులు రాణి, శివ, రాకేశ్, సమన్, కళ్యాణి, వెంకట్, కల్పన, క్షేత్రజ్ఞ, లక్ష్మి, లింగమూర్తి, కావ్య, రేణుఖ, కీర్తన సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ఆరూరి

**మామునూర్ ప్రభాతవార్త మార్చి 30:**



శ్రీరామ నవమి పండుగ మహోత్సవ కార్యక్రమంలో బాగంగా 43వ డివిజన్‌లోని మామునూర్ తిమ్మాపూర్, నక్కలపల్లి, రాంగోపాల్‌పూర్, టీచర్స్ కాలనీ, కుమ్మరపల్లి పలు దేవాలయాల్లో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు వర్దన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఆరూరి రమేశ్ పాల్గొనా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల షన్ముక రెడ్డి, బండి సాంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, పూసల సదానందం, కావటి సారయ్య, కర్ణాటకపు స్వామి, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

### తలంబ్రాలు సమర్పించిన గ్రామ పంచాయితి పాలకవర్గం

### విజయవంతంగా పూజలు మహా అన్నదానం



**వేలేరు ప్రభాతవార్త మార్చి 30:**

మండల కేంద్రంలోని శ్రీ రుద్ర రామేశ్వరాలయంలో శ్రీరామనవమి పర్వదినం సంధర్భంగా గ్రామ పంచాయితి పాలకవర్గం, కమిటి ఆద్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి వెన్నవరం చంద్రశేఖర్ రెడ్డి, మొగిలి చర్ల సుధర్శనం, డా.వెంకటేశ్వర్లు, బొల్లికొండ రాజు, కాసం రాజిరెడ్డి దంపతులతో పాటు గ్రామస్తులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు, పుస్తె మట్టెలు సమర్పించారు, గ్రామ పంచాయితి పాలకవర్గం సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, ఎంపిటిసి ఇట్టబోయిన సంధ్య, వార్డు సభ్యులు దంపతుల తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు, పుస్తె మట్టెలు సమర్పించారు, ఆలయ ప్రదాన అర్చకులు సత్యనారాయణ శర్మ, పరమేశ్వర్ శర్మ కళ్యాణ మహోత్సవానికి ఆశేష భక్తులు మద్య రామనామ స్మరణతో ఘనంగా రాములోరి వివాహ వేడుకలకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని కొత్తవాడ, లేబర్‌కాలనీ, శంబునిపేట, రంగశాయిపేట, యాదవవాడ, రామన్నపేట, బాబీఫంక్షన్‌హాల్ ప్రాంతంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి హాజరై శ్రీసీతారామచంద్రస్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నేత గుండు విజయరాజ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు బొల్లు సతీష్, నంబి మురళి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## బీజేపీ నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

*జనగామ టౌన్, మార్చి30 ప్రభాతవార్త :*



బీజేపీ నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి తెలిపారు. భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ నేడు (శుక్రవారం) సూర్యాపేట రోడ్డు నెల్లుట్ల బైపాస్ వద్ద భారతీయ జనతాపార్టీ నూతన జిల్లా కార్యాలయం వర్చువల్ మీటింగ్‌లో భాజపా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ప్రారంభోత్సవం చేస్తారని, ఈ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ హాజరవుతారని, జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులేనని వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడుగుల రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, శివరాజ్ యాదవ్, బొట్ల ఎనివాస్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

*చిల్పూర్, మార్చి30 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీరామనవమి పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై సీతారాములకు ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మల్కాపూర్ గ్రామంలోసీతారామ చంద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న రాములవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజయ్య తాను సొంతంగా రూ. 2,00,116 ఇస్తున్నట్లు ప్రకటించి డొనేషన్ బుక్‌లో విరాళం రాశారు. సర్పంచ్ కొంగరి రవి, పొలాపెల్లిరంజిత్‌రెడ్డి, ఉపసర్పంచ్ బొబ్బుల వంశీ, గ్రామశాఖ అధ్యక్షులు వెన్నం మాధవరెడ్డి, ద్రాక్షపెల్లి వరప్రసాద్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేసీరెడ్డి మనోజ్‌రెడ్డి, రంగు హరీష్, పార్టీ నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆర్యవైశ్యులు

*జఫర్‌గడ్, మార్చి30 ప్రభాతవార్త :*

శ్రీరామనవమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రామాలయం వద్ద జఫర్‌గడ్ ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండలకేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేభక్తులందరికి జఫర్‌గడ్ ఆర్యవైశ్యసంఘం నాయకులు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడమే కాకుండా ఎండలనుదృష్టిలో పెట్టుకుని మజ్జిగను పంపిణీ చేశారు. సంఘం నాయకులు గందె సీతారాములు, ఇమ్మడి అశోక్, పాల్గొన్నారు.

# రమణీయంగా శ్రీ సీతారాముల కళ్యాణం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని పాతబీటు బజారులో 70వ సారి సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదపండితులు అప్పయ్యశాస్త్రీ, సిద్దాంతి కృష్ణామాచార్యలచే కళ్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించగా వందలాదిమంది భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అలాగే పట్టణంలోని గుండ్లగడ్డలోని ఉమామహేశ్వర ఆలయం ముందుజరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా కళ్యాణం అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని కళ్లెం రోడ్‌లోని శ్రీ భక్తమార్కండేయ దేవాలయంలో జనగామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోపా కమిటీ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, అక్కలదేవి సింహాద్రి, ఉపాధ్యక్షులు ఏల జనార్దన్, కాముని శ్రీనివాస్, దోర్నాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**-రఘునాథపల్లిలో...:**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని దొడ్డుగుట్ట దగ్గర వెలసిన శ్రీ అయోధ్యరామస్వామి దేవాలయం వద్ద గురువారం ఆలయ ప్రధాన ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్రప్రసాద్ ఆద్వర్యంలో వేదపండితులైన సంతోష్, పిండిప్రోలు శ్రీనివాస్‌చే వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీసీతారాముల వారి కళ్యాణమహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రఘునాథపల్లి గ్రామపంచాయతీ తరుపున సర్పంచ్ పోకల శివకుమార్ -లావణ్య దంపతులు, ఎంపీటీసీ పెర్నె ఉష-రవితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, పుస్తెలు, మట్టెలు సమర్పించగా వారితోపాటు ఎస్ఐ వీరేందర్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులు జై శ్రీరామ్ అంటూ



నినాదాలు చేయడంతో ఆలయ ప్రాంగణమంత భక్తిపారవశ్యంతో మారుమోగింది. అనంతరం పెద్దఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కళ్యాణంకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గ్రామపంచాయతీ తరుపున సర్పంచ్ పోకల శివకుమార్ ఆలయం వద్ద ఏర్పాట్లతోపాటు బస్సుసౌకరనయం, తాగడానికి నీరు ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, శ్రీమహాదేవస్వామి ఆలయ చైర్మన్ కూరెల్లి ఉపేందర్, గ్రామ ఉపసర్పంచ్ యాద రాములు, వార్డుసభ్యులు నీలం వాసు, చీమలపాటి రామారావు, ఎడ్ల మల్లేశ్, బొక్కరామచంద్రయ్య, సాయిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, జేరిపోతుల మహేందర్,పోరెడ్డి రాఘవరెడ్డి, దుబ్బాక యాదగిరి, శ్రీకాంత్, శంకర్‌లింగం పాల్గొన్నారు.

**- జఫర్‌గడ్‌లో...:** శ్రీ రా వ ు న వ వి ు పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళాణం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆలయాలు చలువ పందిళ్లతో ముస్తాబుచేసి కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. మండలంలోని కూనూరు, తిమ్మంపేట, ఉప్పుగల్, సూరారం, తమ్మడపల్లి ఐ, జఫర్‌గడ్ మండలకేంద్రంలోని రామాలయం వద్ద సీతారాముల కళ్యాణంకు ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, గ్రామసర్పంచ్ నరేష్ స్వామివారికి పట్టువస్త్రాలు, పుస్తె మట్టెలను, తలంబ్రాలను తీసుకవచ్చారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. అదేవిధంగా తమ్మడపల్లి జీ గ్రామంలో సీతారముల కళ్యాణాన్ని గ్రామస్తులు చిట్టిమల్ల కృష్ణమూర్తి, చడ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామంలోనూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి ఆలయంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**- లింగాలఘణపురంలో...:**లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట శ్రీకోదండరామస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా భక్తులకోసం సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, తదితర ప్రజా ప్రతినిధులు, ప్రజలు కళ్యాణాన్ని తిలకించారు.

**- కొడకండ్లలో...:** మండలకేంద్రంలోని రామాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా కన్నుల పండువగా వేదపండితులు దక్షిణమూర్తి ఆధ్వర్యంలో వేదమత్రోచ్చారణల మధ్య కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**- చిల్పూర్‌లో...:** చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో హనుమాన్ పాటి వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం గ్రామ ప్రజలు, పూజారి బంగిమటం స్వర్తిక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. గ్రామ ప్రజలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, రజని, రామకృష్ణప్రసాద్, మంజుల, సర్పంచ్ కేసిరెడ్డి ప్రత్యూషారెడ్డి, ఉపసర్పంచ్ కేసిరెడ్డి నిర్మల, ఉడుత అనురాధ, నరేంద్రుల అరుణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ వికాస సమితి జిల్లా నూతనకార్యవర్గం

*జనగామ టౌన్, మార్చి30 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా తెలంగాణ వికాస సమితి నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం నిర్వహించారు. పానుగంటి రామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలంగాణరాష్ట్ర ఆవిర్భావం తరువాత వికాస సమితి తెలంగాణ పునః నిర్మాణంలో నిర్మాణాత్మకమైన క్రియాశీల పాత్రను పోషిస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ తరువాత ఎన్నికల అధికారి రమేష్ సమక్షంలో ఏకగ్రీవంగా జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా బీకోజి, ప్రధాన కార్యదర్శిగా కెవి.రమణాచారి, కోఆర్డినేటర్‌గా రాజాసంపత్ దూడల, కోశాధికారిగా అంజయ్య మామిండ్ల, ఉపాధ్యక్షులుగా అవినాష్ కొత్తపల్లి మనోహర్ బాషిపెల్లి, రమేష్ వనమాల, సహాయ



కార్యదర్శిగా లక్ష్మణ్ తాళ్లపల్లి, సుధాకర్ గాదరి, రవి బస్వ, కార్యవర్గ సభ్యులుగా రాజేంద్రప్రసాద్, నర్సమ్మ, తిరుపతిరెడ్డి గోలి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా రామమూర్తి పానుగంటి, జయపాల్‌రెడ్డి నిమ్మ, దసురు బానోత్, రవీందర్ బానోతులను ఎన్నుకున్నారు.

# వైభవంగా సీతారామచంద్రుల కళ్యాణం

**-కళ్యాణ వేడుకల్లో మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్-ముత్యాలతలంబ్రాలు సమర్పించిన వెన్నం శ్రీకాంత్‌రెడ్డి దంపతులు**





**మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త**

ప్రతి సంవత్సరం నిత్యం పెళ్లికొడుకులా ముస్తాబై సీతమ్మను పరిణయం ఆడే రాములోరి కళ్యాణ వేడుకలు గురువారం మండలంలోని రెడ్యాల గ్రామంతోపాటు వివిధ గ్రామాలల్లో భక్తిశ్రద్ధల నడుమ కళ్యాణ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని రెడ్యాల గ్రామంలో సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి,బిందు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధల నడుమ సమర్పించారు. ఈ వేడుకలకు మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్‌తోపాటు, కాంగ్రెస్‌పార్టీ జాతీయ ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, ఇతర నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో గత సంవత్సరం వెన్నం శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో తన సొంత వ్యవసాయ భూమిలోనే సొంత ఖర్చులతో నిర్మించిన రామాలయంలో సీతారామ కళ్యాణ వేడుకలను సాయంకాలం భక్తుల కోళాహళాల నడుమ నిర్వహించారు. ముందుగా సీతారాముల విగ్రహ ప్రతిష్టలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకొచ్చి దేవాలయంలో నెలకొల్పారు. అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు అందజేసి భక్తిని చాటుకున్నారు. దీంతో ఏ ఇంట చూసినా కళ్యాణశోభ సంతరించుకుంది.

# ఎమ్మెల్యే రెడ్యా మొద్దనిద్ర వీడాలి

**-మార్కెట్ కూలీలకు ఇచ్చిన మాట అమలు చేయాలి-కాంగ్రెస్‌పార్టీ డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు రాంచంద్రునాయక్**



**డోర్నకల్, మార్చి30, ప్రభాతవార్త**

సర్పంచ్‌స్థాయి నుండి మంత్రిస్థాయివరకు ఆదరిస్తూ గత నాలుగు దశాబ్దాలుగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ ద్వారా ప్రజాప్రతినిధిగా ఎన్నికచేస్తే కన్నతల్లిలాంటి పార్టీకి ద్రోహం చేసి పార్టీ పిరాయించిన వ్యక్తికి ఈ ప్రాంత ప్రజలు బుద్దిచెప్పాలని డోర్నకల్ కాంగ్రెస్‌పార్టీ బాధ్యులు జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని గత నాలుగు సంవత్సరాల క్రితం కూరగాయాల మార్కెట్ నిర్మాణం కోసం ఉన్న మార్కెట్‌కు కూల్చి ఇప్పటికి నిర్మాణం పూర్తికాకపోవడంతో కార్మికులతో మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్నా కురగాయాలమార్కెట్ నిర్మాణం పూర్తిచేయకపోవడం ఎమ్మెల్యే రెడ్యానాయక్ పనితీరు ఎంటో తెలుస్తుందన్నారు. అంతేకాకుండా మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవితలు మాటలకే పరిమితమవుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని వచ్చే ఎన్నికల్లో తగినబుద్ది చెబుతారని అన్నారు. తనంతరం ఇటీవల ఇల్లుదగ్దమై అనాథలుగా మారిన మున్సిపల్ కార్మికుడు చుక్క వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి జరిగిన విషయాలు తెలుసుకొని కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, వెంకన్న, సుమెత్‌జైన్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎండి ఖాసీం, రామ, ప్రవీణ్‌కుమార్, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# స్వామివారికి పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని వెల్ది గ్రామంలోని శ్రీ చెన్నకేశవ ఈశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. సీతారాములు కళ్యాణ మహోత్సవానికి గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయకుమార్ పుస్తెమట్టెలు, పట్టు వస్త్రాలు అందజేశారు. ముందుగా దేవాలయంలో పూజారి వెంకటసత్యనారాయణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాములు కళ్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామసర్పంచ్ రుద్రారం లక్ష్మీసాయికుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, ఉపసర్పంచ్ ననుమాల రవీందర్, వార్డు సభ్యులు బాబురావు, గంగారం, పద్మ, హేమలత, ఇంద్ర, రమా, కుమార్, రాజయ్య, గ్రామ నాయకులు పెంచాల కిషన్‌రావు, పోలు శ్రీనివాస్, పోచంపల్లి మహేష్, రాజు, ప్రసాద్, ప్రవీణ్, వీరేశం, చంద్రమౌళి, రమణాచారి, పరశురాములు, పెంచాల శ్రీనివాస్, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# కన్నుల పండుగగా కళ్యాణ వేడుకలు



**డోర్నకల్, మార్చి30, ప్రభాతవార్త**

సీతారామ కళ్యాణ వేడుకలను భక్తులు ఎంతో వైభవంగా కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని రైల్వే రామమందిరంలో సీతారాములవారి కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా రైల్వే అధికారి శివఆంజనేయులు, కనకరాజు, డిజెఎం రావు, శ్రీనివాస్, శివశాస్త్రీ, నవజీవన్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో భక్తులకు అన్నప్రసాదాలతోపాటు త్రాగునీటిని అందించారు. అందించినవారిలో తాళ్లూరి హనుమయూత్ సభ్యులు హనుమ, వేణు, సతీష్, రహిం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఏఐసిసి పిలుపుమేరకు నిరసన

**మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త**

దేశంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐసిసి పిలుపుమేరకు నేడు జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి, కొండపాక తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం గురువారం వైభవంగా జరిగింది. కాగా పోతిరెడ్డిపల్లి గ్రామానికి పరిపాటి వంశీయులు పక్షాన డాక్టర్ పరిపాటి రూపా శరత్ రెడ్డి లు కొండపాక లో ఆలయ కమిటి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించగా వందలాది భక్తుల నడుమ వేద పండితులు మంత్రోచ్ఛరణాల మధ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా పోతిరెడ్డిపల్లిలో కళ్యాణ నిర్వహణ తో పాటు అన్నదానానికి తిప్పని సమ్మయ్య, కొలిపెట్టి మొండయ్య, మహేందర్, సదానందం, తోట సంపత్ ల బృందంతో పాటు గ్రామస్థులు విరాళాలు సేకరించారు. తిప్పని చంద్రయ్య, తాళ్ళపల్లి శ్రీనివాస్, తిప్పని ప్రశాంత్, రాపల్లి పరుశురాములు, తిప్పని అజయ్, రాపర్తి శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**- బేతిగల్ లో హజరైన ఎమ్మెల్యే ఈటల....**

వీణవంక మండలంలోని బేతిగల్ లో గురువారం జరిగిన సీతారాముల కళ్యాణంకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హజరై సీతారాములను ఆశీర్వదించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, ఎంపిటిసి మోరే స్వామి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ సంపత్ రావు, నేత మోటం వెంకటేష్ లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

## హాజరైన ఎమ్మెల్యే గండ్ర దంపతులు

## ఆలయాలకు తరలివచ్చిన భక్తులు

భూపాలపల్లి, మార్చి30, (ప్రభాతవార్త)

శ్రీరామనవమి పర్వదినంను పురస్కరించుకొని గురువారం పలు ఆలయాల్లో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణం అంత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. జిల్లాలోని పలు ఆలయాల్లో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంకు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీసీతారాములు కళ్యాణంను వీక్షించారు. ఆలయాల్లో జరిగిన పెండ్లి తంతుకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీలు పలు ఏర్పాట్లు చేశారు. కళ్యాణంను వీక్షించటం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావటంతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. భూపాలపల్లి నియోజక వర్గంలోని రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో, రావులపల్లి గ్రామంలో, గణపురం మండలం చెల్పూర్‌లో, భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీ శ్రీసీతారామ ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. పట్టణంలోని సుభాష్‌కాలనీ ఆలయంలో సింగరేణి కాలరీస్ కంపనీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం సందర్భంగా పురోహితులు ప్రసాద్ ఆచార్యులు, శ్రీనివాసాచార్యులు కళ్యాణం తంతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దంపతులు మాట్లాడుతూ భక్తుల ఆహ్వానం మేరకు సీతారాముల ఆశీర్వాదంతో వేడుకల్లో పాల్గోనటం సంతోషంగా ఉందని, రాబోవు రోజుల్లో సీతారాముల దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, మంచి ఆలోచనలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. సీఎం కేసిఆర్ సారధ్యంలో అనేక అభివృద్ది సంక్షేమ పథకాలు అమలు చేయటంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ది దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, సింగరేణి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్‌లు మాడ కమల, ముంజంపల్లి మురళీధర్, మేకల రజితమల్లేష్, పిల్లలమర్రి శారదనారాయణ, ముంజాల రవీందర్, జక్కం రవికుమార్, భారత జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి, నాయకులు బేతోజు వజ్రమణి తదితరులు పాల్గోన్నారు. కళ్యాణం అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.






## నేడు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు

భూపాలపల్లి, మార్చి30, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా ప్రధాన కోర్టు ఆవరణలో శుక్రవారం నిర్వహించనున్నారు. జిల్లాలో కోర్టులు ఏర్పాటు అనంతరం ఎన్నికలు జరగటం ఇదే మొదటిసారి. జిల్లాలో 53 మంది న్యాయవాదులు బ్యాలెట్ పద్దతిలో ఓటింగ్‌లో పాల్గోననున్నారు. అధ్యక్షపదవికి చల్లూరి మధు, ఎం రవీందర్, ఎదులాపురం శ్రీనివాస్ పోటీ పడుతుండగా ఉపాధ్యపదవికి ఇద్దరు, ప్రధాన కార్యదర్శి పదవికి ముగ్గురు పోటీ పడుతుండగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుంది.

## ఘనంగా రాములోరి కళ్యాణోత్సవం

టేకుమట్ల మార్చి 30, (ప్రభాతవార్త)

మండలంలోని గర్మిళ్ళపల్లి, దుబ్యాల, వెలిశాల, టేకుమట్ల మండల కేంద్రంలో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి పర్వదినను పురస్కరించుకొని రాములోరి కళ్యాణాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గోన్నారు. సీతారాముల కళ్యాణంలో మండలంలోని అన్ని గ్రామాలలో సీతాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ పోలాల సరోత్తమ్‌రెడ్డి, టేకుమట్ల సర్పంచ్ పోలాల సరోత్తమ్‌రెడ్డి, టేకుమట్ల ఎంపిటిసి ఆది సునీత రఘు, గర్మిళ్ళపల్లి సర్పంచ్ నల్లబెల్లి రమ రవీందర్, దుబ్యాల సర్పంచ్ బిల్లాకంటి ఉమేందర్రావు, రాఘవరెడ్డిపేట సర్పంచ్ చదువు మధుర మహేందర్‌రెడ్డి, వెలిశాల సర ్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, టేకుమట్ల ఉపసర్పంచ్ నిమ్మల స్వామి ఆయా గ్రామాల సర ్పంచులు ఎంపిటిసిలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తాడిచర్లలో వైభవంగా సీతారాములు కళ్యాణం

మల్హర్‌రావు, మార్చి 30, (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన తాడిచర్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఈసందర్భంగా శ్రీ సీతారాములు విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి హనుమాన్ సెంటర్ నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రహ్లద్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో సీతా రాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల, గాదంపల్లి, కిషన్‌రావుపల్లి తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్, స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, హనుమాన్ దీక్షాపరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు..

### -మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్

మొగుళ్లపల్లి, మార్చి 30, (ప్రభాతవార్త)

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వాగుల నుండి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జాడీ శ్రీధర్ అన్నారు. మండలంలోని పెద్ద కోమటిపల్లి, ఇప్పలపల్లి గ్రామాల మధ్య పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నామన్నారు. ఈక్రమంలో ఏపి29వి3396 అనే నంబర్ గల లారీని, సీతారాంపూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ అడప మొగిలిని, లారీ యజమాని ఆరుకొండ శశి కుమార్‌ను, జేసిబి టియస్02ఈవి5807నంబర్ గల జేసిబి డ్రైవర్ కోర్కంటి శ్రీకాంత్, వావిలాల గ్రామానికి చెందిన జేసిబి ఓనర్ కూరపాటి సదానందంను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్

కాటారం, మార్చి 30, (ప్రభాతవార్త)

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాటారం ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాల, గిరిజన సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు రోజుకొక మార్గాన్ని ఎంచుకొని అమాయకులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగే విధంగా వారికి తెలియపరుచాలని సూచించారు. ఎవరైనా సరే వారి యొక్క వ్యక్తిగత వివరాలను తెలుపరాదని అన్నారు. వారి గోప్యతను అడిగే విధంగా ఎవరైనా ఫోన్‌లో అడిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుళ్లు లక్ష్మీరాజ్, సతీష్, స్వాతి, ఆయా పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలి

## ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్న మోడీ ప్రభుత్వం

## సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు

భూపాలపల్లి, మార్చి30, (ప్రభాతవార్త)

పాలక ప్రభుత్వాలు నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పోరు యాత్ర ముగిసిన అనంతరం గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సమీపంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. అనంతరం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షతన పాత ఎర్ర చెరువు వద్ద నిరుపేదలు వేసుకున్న గుడిసెల స్థలం వద్ద సీపీఐ జండాను ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలో కేసిఆర్‌లు ఎన్నికల సమయంలో ఇచ్చిన మ్యానిఫెస్టోలో పొందుపరచిన విధంగా నిరుపేదలకు ఇల్లులేని వారికి ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వక పోవటంతో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం పోరాటాలకు పిలుపు ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం లాభాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేయటంలో భాగంగా బడా పెట్టుబడిదారులకు అప్పనంగా అమ్ముతున్నారని ఆరోపించారు. బడా పెట్టుబడిదారులైన ఆదాని, అంబానీలకు రాయితీలు కల్పిస్తూ పేద మధ్య తరగతి వర్గాలపై మాత్రం పన్నులు వేయటంతో పాటు ధరలను గణనీయంగా పెంచుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యతిరేకించాలని, అవసరమైతే బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్‌ను స్తంబింప చేయాలని కోరారు. తెలంగాణ విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం కేసిఆర్ పాలన సాగిస్తున్నారని, కనీసం పేదలకు ఇళ్ల స్థలాలను సైతం పంపిణీ చేయటం లేదని అన్నారు. ఇందులో భాగంగా విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ప్రజా పోరు యాత్ర చేపట్టిందని, ఎప్రిల్ 5న హనుమకొండలో ముగింపు సభ నిర్వహిస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని తక్కల్లపల్లి శ్రీనివాసరావు కోరారు. పట్టణ నాయకులు సోతుకు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్, క్యాతరాజు సతీష్, విజయసారధి, కొరిమి సుగుణ, జ్యోతి, నూకల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాములోరి కళ్యాణం

### -పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి, ఎమ్మెల్యేదంపతులు

*మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త*

మహబూబాబాద్‌జిల్లా కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం గురువారం వేదమంత్రోచ్ఛరణల నడుమ ఘనంగా జరిగింది. రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్,సీతామహాలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. కాగా ఉదయమే రామచంద్రస్వామి, సీతమ్మల విగ్రహాలను సన్నాయి వాయిద్యాల మధ్య ఊరేగింపుగా రథంపై కళ్యాణ మంటపం వద్దకు తీసుకొచ్చారు. ఆలయ కమిటీ నిర్వహకులు ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి సాదరంగా ఆహ్వానించారు. విగ్రహాలను వేదికపై ప్రతిష్టించి





కళ్యాణాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 12.30గంటల సమయంలో అర్చకులు వేదమంత్రాల మధ్య సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మంత్రి, ఎమ్మెల్యే దంపతులు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఉత్సవకమిటీ చైర్మన్ దంపతులు, తలంబ్రాలను వేసి రాష్ట్ర ప్రజలకు, భక్తులందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కృపాకటాక్షం జిల్లా ప్రజలకు ఎల్లవేళల ఉండాలని కోరారు. అనంతరం వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆలయ ప్రాంగాణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, మాలే నాగేశ్వర్‌రావు, గద్దె రవి, హోంనారాయణ, మార్నేని వెంకన్న, బొనగిరి గంగాధర్, చిట్యాల జనార్ధన్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, గుండా రాజశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త*

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 12నెలల వేతనాలు అందజేయుటకు అమోదం తెలిపి ఉత్తర్వులు ఇచ్చిన సందర్భంగా సిఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్‌ల చిత్రపటాలకు సంఘం అధ్యక్షుడు మాలోతు బిక్షపతినాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 18సంవత్సరాల నుండి పనిచేస్తున్న 1900మంది ఉపాధ్యాయుల సర్వీసులను ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరణ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సోమేశ్వర్, జిల్లా అధ్యక్షుడు ధరావత్



బాలాజీ, కోశాధికారి శ్రీను, వట్టం శంకర్, యాప సంపత్, కోరం శ్రీరాములు, పడిగా విజయ్‌కుమార్, సంగెం శ్రీనివాస్, హన్మంతు, కిషన్, భరత్, రవి, భారతమ్మ, పుష్పలీల, హైమ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



*మహబూబాబాద్/చిన్నగూడూరు, మార్చి30, ప్రభాతవార్త*

శ్రీరామనవమి సందర్భంగా గురువారం చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం నూకల స్వరూప్‌రెడ్డి, సందేనబోయిన వెంకన్న దంపతుల ఆధ్వర్యంలో రాములవారి కళ్యాణం వేదమంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవోపెతంగా జరిగింది. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి, సర్పంచ్ చెవుల రాధముత్తయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గౌడసంఘం సోసైటి అధ్యక్షుడు గునిగంటి వెంకన్న, ఆడేపు వీరభద్రం, వల్లూరి కృష్ణారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీరాంశ్రీనివాస్, శ్రీరాం రమేష్, వెంశెట్టి వెంకన్న, పెరంబూదురు సీతయ్య, కృష్ణ, బండి వెంకన్న, పానుగంటి అర్జున్, తిప్పర్తి సతీష్, బత్తిని శ్రీను, సందనబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శనిగపురంలో శ్రీరామనవమి వేడుకలు

*మహబూబాబాద్/నెహ్రూసెంటర్, మార్చి30, ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శనిగపురం ప్రాంతంలో వేరువేరు ప్రాంతాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకలను ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి జాతీయ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌తోపాటు మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గుగులోతు వెంకట్‌నాయక్, ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మాజీ సర్పంచ్‌లు రామరాజుబిక్షపతి, ఎల్దండి వెంకట్‌రెడ్డి, గుగులోతు రాజు, తోట మల్లయ్య, రామరాజు, జనార్ధన్, బొమ్మరాజు కుమారస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం కమనీయం



*మరిపెడ, మార్చి30, ప్రభాతవార్త*

మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం రామాలయంలో జగదాభిరాముని కళ్యాణం ఆనందోత్సవాల నడుమ నిర్వహించారు. కళ్యాణక్రతువులు వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు. దాములోరి కళ్యాణాన్ని వీక్షిచేందుకు వేలాదిమంది భక్తులు, అధికారులు, అనధికారులు, ప్రముఖుల నడుమ వేదమంత్రోత్సరణల మధ్య జరిగింది. ఉదయం నుండి భక్తులకు ఆలయాలకు పోటెత్తారు. దీంతో రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో కళ్యాణ గడియల కోసం భక్తులు వేచిచూశారు. ఆయా ఆలయాల్లో అర్చకులు కళ్యాణతంతువులు ప్రారంభించి సీతారాములను వేదికపైకి తీసుకొచ్చి క్రతువులు ప్రారంభించి వేదమంత్రోచ్ఛరణలతో స్వామివారికి జీలుకర్రబెల్లం, తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు వడపప్పు పానకాన్ని అందించారు. మండలంలోని తండధర్మారంలో మరిపెడ ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు ఆధ్వర్యంలో అన్నాదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రామచంద్రాపురంలో సీతారాముల కళ్యాణం



*మహబూబాబాద్, మార్చి30, ప్రభాతవార్త*

మున్సిపాలిటీ కేంద్రంలోని రామచంద్రాపురం కాలనీలో రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది. గురువారం మధ్యాహ్నం 12.30గంటల సమయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వెంకటాచారి ఆధ్వర్యంలో కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయాన్నే సీతారాముల వారి విగ్రహాలను ఆలయానికి తీసుకొచ్చి ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేదికపై ప్రతిష్టించి వేదమంత్రాల నడుమ కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు తలంబ్రాలు వేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళినాయక్ పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలపై రాములవారి దివెనలు ఉండాలని కోరారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, మాజీ వార్డ్ కౌన్సిలర్ చలమల్ల నారాయణ, భాస్కర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూనియర్ బాల్‌బ్యాట్‌మెంటన్ పోటీలకు అసీం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మార్చి30, ప్రభాతవార్త*



జాతీయస్థాయి పోటీలకు మహబూబాబాద్‌లోని క్యాబిన్‌రోడ్‌కు చెందిన సయ్యద్ అసీం (తండ్రి బీఆర్ఎస్ నాయకులు ఆదిల్‌పాషా) జూనియర్ బాల్‌బ్యాట్‌మెంటన్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 27 నుండి 29వరకు హైద్రాబాద్‌లోని ఈసిఐఎల్ మారుతి నగర్‌లో జరిగిన రాష్ట్రజట్టు ప్రాపబిల్స్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభకనబర్చి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికకావడం జరిగింది. ఏప్రిల్ 1 నుండి 5వరకు మహ రాష్ట్రలోని అకోలా జిల్లాకేంద్రంలో జరుగనున్న జాతీయస్థాయి బాల్‌బాట్‌మెంటన్ పోటీలలో పాల్గొంటాడు. ఉమ్మడివరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి వీరన్న, ఉమ్మడి వరంగల్‌జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ కాట భాస్కర్, కోచ్ తప్పెట్ల రవి, పిఈటి రవీందర్, మానుకోట బాల్‌బ్యాట్‌మెంటన్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, మిత్రులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అసీం మన మహబూబాబాద్ వాసి కావడం ఎంతో గర్వకారణం అన్నారు.

## ఘనంగా శ్రీరాముని కళ్యాణం



*కురవి,మార్చి30, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవోపెతంగా గురువారం నిర్వహించారు. కర్నాటక మోహన్‌రావు, సముద్రాల ప్రకాష్, ఓంప్రకాష్, వేంశెట్టి జగదీష్, కర్నాటి నాగన్న, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, పలువురు భక్తులు పాల్గొన్నారు. గుండ్రాతిమడుగు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే విగ్రహాలను ఆలయానికి తీసుకొచ్చి ఎదుర్కోలు నిర్వహించి ఆలయంలో ప్రతిష్టించి వేదమంత్రోచ్ఛరణల నడుమ కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, వార్డు సభ్యులు భవానిఉపేందర్, రాజు, పూజారులు రంగబట్టార్, రిషికేష్ బట్టర్, సుదర్శన్‌రెడ్డి, సోమనర్సింహరెడ్డి, అనిల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మైసయ్య, ఉపేందర్, మల్లేష్, లక్ష్మణ్, విజయ్, నాగేష్, భక్తులు పాల్గొన్నారు.

# రామరాజ్యం రావాలంటే.. రాహుల్ ప్రధాని కావాల్సిందే : బెల్లయ్యనాయక్

నెల్లికుదురు, మార్చి 30, ప్రభాతవార్త



భారతదేశంలో శ్రీరాముడు యేలిన ప్రజారాజ్యం రావాలంటే దేశానికి స్వాతంత్ర్య తెచ్చి,దేశంకోసం ప్రాణాలొడ్డిన భారత ప్రధానమంత్రుల కుటుంబ నేప్యదం,నిస్వార్ధం రాజకీయం పాలన చేయడానికి భారత దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానికి కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆల్ ఇండియా ఆదివాసుల ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... శ్రీరాముడు ఆదర్శవంతమైన రాజుగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయ్యి, ధర్మాన్ని నాలుగు పాదాల నడిచేలి పాలన చేసిన ధర్మపాలకుడు, నేటి యుగానికి చారిత్రక పురుషుడయ్యాడన్నారు.

కాని నేటి పాలకులు శ్రీరాముని అడ్డుగా పెట్టుకుని దేవుల్లా పేరుతో రాజకీయ రంగు పులుముతూ మతాల చిచ్చుపెడ్తు రాబందుల రాజ్యం పాలన కొనసాగుతున్న నేటి భారతదేశంలో ఆధర్మ పాలన కొనసాగు తుందన్నారు. దానికి ఉదహారణే ఇటీవల యువనేత రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడోయాత్రతో యావత్తు భారతదేశ ప్రజలు రాహుల్‌గాంధీకి బ్రహ్మారథం పట్టు,ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి మోడీకి ఓడిపోతామనే భయం పట్టుకుందన్నారు.మోడీ ఇంటి పేరు కించపర్చాడన్న కేసులో మార్చి 23న గుజరాత్‌లోని సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి జైలు శిక్ష విధించిడం,తీర్పు వెలువెడిన 24గంటలలోపే లోక్‌సభ సెక్రెటేరియేట్ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు. కేవలం నిందలకే రెండెండ్లు జైలు శిక్షపడితే..ఇది ఏలాంటి భయంతో కూడిన కృత్రిమ చట్టమో అర్ధం చేసుకొవచ్చునన్నారు. మోడీకి రాహుల్‌గాంధీ భయం పట్టుకోవడానికే కావాలనే ఒచట్టాన్ని తీసుకొచ్చి, తెచ్చిన చట్టంతో ప్రతిపక్ష నేత గళాన్ని ఆణచి వేసేందుకు ప్రయత్నించారని దుయ్యబట్టారు. భారతదేశంలో ప్రశ్నించే వారిని అనగతొక్కాలనే ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెప్తారాన్నారు.అనంతరం మండల కేంద్రంలోని శ్రీరాములోరి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శంచుకుని శ్రీరామరాజ్యాన్ని తలపించే రాహుల్‌గాంధీ రాజ్యం రావాలని కోరుకున్నట్లు తెలిపారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శా

మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ సహోదరుడు కుమ్మరికుంట్ల శంకర్ కొద్ది కాలంగా లివర్‌వ్యాదితో బాదపడ్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆల్ ఇండియా ఆదివాసుల ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ పలువురు పార్టీ శ్రేణులతో కలిసి పరామర్శి, ఆర్దిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మహబాద్ జిల్లా అధ్యక్షులు మేఖల వీరన్న, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,ఎంపిటీసి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, గ్రామశాఖ కన్వీనర్ రత్నపురం యాకయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు పూర్ణచందర్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎచ్ మల్లేష్, యూత్ కాంగ్రేస్ నాయకులు మద్ది రాజేష్, వార్డు సభ్యులు పులి శ్రీనివాస్, గుగులోతు బాస్కర్, గడ్డం అరుణ్‌కుమార్, ఆకుల కోంరెల్లీ,నర్సయ్య, చట్ల యాకయ్య, వరిపెల్లి లక్ష్మయ్య, కొంపెల్లి శ్రీశైలం,ఎండి అమీర్‌ఖాన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాములోరి కళ్యాణం వేడుకలు

నెల్లికుదురు, మార్చి 30, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామ నవమిని పురష్కరించుకుని అయా గ్రామాల్లో గురువారం శ్రీరాములోరి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించగా భక్తులతో అయా దేవాయాల వద్ద సందడి నెలకొంది.కాగ మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీరాముని కళ్యాణాన్ని నిర్వహించి అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు, మండలంలోని మదనతూర్తి గ్రామంలోని శ్రీరాములోరి ఆల యంలో శ్రీరాముని కళ్యాణాన్ని నిర్వహించి అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు, శ్రీరామగిరిలో బొడ్రాయి ప్రాంగణం వద్ద వివేకానంద సాంస్కృతిక కళాసమితీ ఆధ్వ ర్యంలో, మండలంలోని నైనాల గ్రామంలో స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ శ్రీరాముని కళ్యాణం, అన్నధాన కార్యక్రమంలో పాల్గొనగా, బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో శ్రీరాములోరి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అయా కార్యక్రమాల్లో కార్యక్రమాల నిర్వహాకులు,భక్తులు, వేదపం డితులు పాల్గొ న్నారు.

**తొర్రూరులో.....**

తొర్రూరు : భక్తిశ్రద్ధల నడుమ సీతారామ కళ్యాణ వేడుకలను భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషా దయాకర్‌రావులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం మండలంలోని పాటిమిదగుడి, ఆర్యవైశ్యసంఘం, నాంచారి మడూరు, వివేకానంద అసోసియేషన్, టీచర్‌కాలనీ, పాతశివాలయం, మాటేడు, దుబ్బతండ తదితర ప్రాంతాలల్లో జరిగిన సీతారామ కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నామన్నారు. రాముని జీవితం ఆదర్శప్రాయం అని తండ్రిమాట జవదాటకుండా ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చినమాటపై నిలబడుతూ గొప్పపరిపాలన చేస్తూ ప్రజలను సొంతమనషుల్లా చూసుకొని పరిపాలన చేశాడన్నారు. సీతమ్మ మహాసాధ్వి అని భర్తమాటను జవదాటని ఆదర్శ ఇల్లాలు అని సీతారాములు ఆదర్శ దంపతులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, మంగళపల్లి రాంచంద్రయ్య, మార్కెట్‌కమిటీ చైర్మన్ శాంతసీతారాములు, కుర్ర శ్రీనివాస్, రైతుసమితి కోఆర్డినేటర్ దేవెందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపెల్లిలో....**

దంతాలపెల్లి : భక్తిశ్రద్ధల నడుమ సీతారాముల కళ్యాణ వేడుకలను గురువారం భక్తులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాలల్లో సీతారాముల కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా దాట్లగ్రామంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో సర్పంచ్ కొమ్మినేని రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైకి పుష్పగుచ్చం అందచేత

నెల్లికుదురు, మార్చి 30, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన కనుతుల క్రాంతి కిరణ్‌ను గురువారం మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి,శాలువతో సన్మానిం చారు.ఈ కార్య క్రమంలో జాతీయ మాలమహానాడు నేతలు రాష్ట్ర పోలీట్ భ్యూరో చైర్మెన్ ఆశోద బాస్కర్, జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, మాజీ అధ్యక్షులు ప్రకాష్, చదల యాకాంతం,మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, మాల జర్నలిస్టు అసొసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, పత్తి దర్గయ్య,సంజీవ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

నెల్లికుదురు, మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని మదనతూర్తి గ్రామ శివారు టీక్య తండాలో సిసి రోడ్డును ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ కొమ్ము అనీల్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లా డుతూ....గ్రామశివారు టీక్యతండా పాఠశాల నుండి ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల నుండి 5లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభిం చామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ హనుమంతు,బిఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు మంద అశోక్, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు, గోపగాని యాకన్న, రేణుక, టిసి గోపగాని శేఖర్,అజిత్ నాగముని, తండావాసులు జామ్లా,మదు,హామ్య, వీరన్న,సుధాకర్, రెడ్డి,మహేందర్,రాందన్ తదితరులు పాల్గొన్నాను.




# అభివృద్ధిపనులను దశలవారిగా చేపడుతాం

తొర్రూరు రూరల్, మార్చి 30, ప్రభాతవార్త



ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులను దశలవారిగా పూర్తిచేస్తామని జిల్లా ప్రజాపరిషత్ బీఆర్‌ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దదుబ్బతండ గ్రామంపచాయతీ పరిధితోపాటు బీమునితండా, సోమ్లతండ, మంగళిసాయితండాల పరిధిలో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోతు విజయ్‌కుమార్, మండలపరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అంకుశ్, పులి వెంకన్న, సురేష్, వార్డు సభ్యులు జాటోతు శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులులేని లోటు తీర్చడం అభినందనీయం

తొర్రూరు రూరల్, మార్చి30, ప్రభాతవార్త



సమాజంలో తలిదండ్రులు కోల్పోయిన పిల్లలను సొంతవారే చేరదీయని సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇలాంటి సమయంలో మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన విద్యార్ధి రాజు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్ధి వివిధ పోటీలల్లో పాల్గొని జిల్లాస్థాయి ప్రథమ బహుమతి పొందాడు. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అయితే రాజు తల్లిదండ్రులను కోల్పోగా ఈ క్రమంలోనే మేనమామ తల్లిదండ్రులు లేని లోటును తీర్చుడమే కాకుండా రాజు సమస్యలను పరిష్కరిస్తూ తోడుగా నిలుస్తుండడంతో లయన్స్‌క్లబ్‌సభ్యులు రాజు మేనమామ దంపతులు తోట అశోక్-ఇందిర దంపతులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ రేగూరి వెంకన్న, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రభాకర్‌కు సన్మానం

నెల్లికుదురు, మార్చి 30, ప్రభాతవార్త



మండంలోని శ్రీరామగిరి గ్రామానికి వివేకానంద సాంస్కృతి కళాసమితి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గాజుల ప్రభాకర్ ఉన్నత చదువులో రాణించి శాస్త్రవేత్తగా ఎదిగిన క్రమంలో గ్రామానికే గర్వకారణంగా శ్రీరామ నవమి ఉత్సవంలో గురువారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాధర్‌రాజు,ఎడ్ల మహేష్, మాధురి ప్రశాంత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# కమనీయం. .సీతారాముల కళ్యాణం

### గ్రామగ్రామాన శ్రీరామనవమి వేడుకలు





గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని గ్రామాలన్నీ గురువారం రామనామస్మరణతో మారుమోగిపోయాయి. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాలలో అందుబాటులో ఉన్న దేవాలయాలలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఉత్సవ కమిటీలు పోటీ పడి రెండు మూడు చోట్ల ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుక జరిగిన అన్ని ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. మండలంలోని నాయకపల్లి గ్రామంలోని రామాలయంలో సీతారామ కళ్యాణోత్సవం నిర్వహించగా మిగిలిన అన్ని గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల్లో ఈ వేడుకలు జరిగాయి. గూడూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసీతారామ కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన వేడుకలు ఒంటిగంటకు కళ్యాణోత్సవం, శ్రీరామ శతనామార్చనతో ముగిసాయి. పట్టణంలోని గ్రామపంచాయతి ప్రాంగణంలో ఎదుర్కోళ్ల వేడుక నిర్వహించగా గ్రామపెద్దలు స్వామి వారికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు, మంగళసూత్రాలు తీసుకొని మంగళవాయిద్యాల నడుమ ఆలయం వరకు తరలివెళ్లారు. ఆలయ ప్రాంగణంలోని ప్రత్యేక వేదికపై కళ్యాణోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొనగా అందులో సగానికి పైగా బద్దిపోచమ్మతల్లి భక్తులు పాల్గొన్నారు. భక్తి పారవశ్యంతో జయజయధ్వానాలు పలికారు. స్వామివారి కళ్యాణంలో భాగంగా తలంబ్రాల వేడుక సమయంలో శివసత్తులు ఒకరిపై ఒకరు సామూహికంగా అక్షింతలు చల్లుకుంటూ అక్కడున్న వారిని ఆకట్టుకున్నారు. కళ్యాణోత్సవం అనంతరం అదే ప్రాంగణంలో దేసు భిక్షపతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా స్థానిక పురోహితుడు పర్వతోజు నరేష్‌శాస్త్రి ఇందుకు సహకరించారు. కళ్యాణోత్సవ పూజలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సుజాత దంపతులు, శివాలయ ఛైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, దేసు భిక్షపతి, జీవన్‌మాల, సమ్మెట సుధాకర్, లలిత దంపతులు పాల్గొనగా లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి ప్రతినిధులు మేర్గు నరేష్, పుల్లూరు భాస్కర్, చిక్కుల నరేష్, పిట్టల మధు, బల్ల్యుకూరు సంపత్, బాషబోయిన అయిలయ్య, మేర్గు భరత్, పానుగంటి నవీన్ తదితరులు ఉత్సవ నిర్వహణకు తమ సేవలందించారు. ఇదిలా ఉండగా అదేరోజు రాత్రి సీతాసమేత రామచంద్రస్వామిని పట్టణంలో రథయాత్రతో ఊరేగించారు. భక్తులు ఇంటింటికి హారతులు పట్టి సీతారామచంద్రులరే మోకరిల్లారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవి ఎలా జరుగుతున్నాయనే దానిమీద ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఇనుగుర్తి సాంఘిక సంక్షేమశాఖ గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ విజయలలిత అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించేందుకు విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ పలు విశయాలను విద్యార్థుల దృష్టికి తెచ్చారు. టెక్నాలజీ ఏ స్థాయిలో పెరుగుతున్నదో అదే స్థాయిలో సైబర్ నేరగాళ్ళ సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. విద్య ద్వారా విజ్ఞానాన్ని పెంచుకుంటున్న విద్యార్థులు ముందుగా ఈ నేరాల గురించి తెలుసుకొని ఇంట్లో తల్లిదండ్రులకు, తెలిసిన వారికి అవగాహన కలిగించి ఈ నేరాల పట్ల వారు అప్రమత్తంగా ఉండే విధంగా చూడాలన్నారు. సైబర్ నేరాల గురించి వివరించేందుకు సమావేశంలో పాల్గొన్న పోలీస్ కానిస్టేబుల్ బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేసే వివిధ రకాల మోసాలు, నేరాల గురించి వివరించారు. ఆన్‌లైన్ ద్వారా ఏదైనా మోసం జరిగినట్లు గుర్తిస్తే వెంటనే 1930 లేదా 100కు డయల్ చేయాలన్నారు. దీని వల్ల వెంటనే సైబర్ నేరగాళ్లను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో విద్యాలయ సైబర్ అంబాసిడర్ సభ్యులు ధనలక్ష్మి, స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంది సోమయ్య ఆ గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, నోటు బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు అందజేసారు. ఈమేరకు ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమయ్య పరీక్షా సామాగ్రిని విద్యార్థులకు అందజేసారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా వార్షిక పరీక్షలు రాయాలని, మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయసుశీల, యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య సంఘటనపై కేసు నమోదు

### భర్త వేధింపుల వల్లేనని పుట్టింటివారి ఫిర్యాదు

గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని లైన్‌తండాకు చెందిన భూక్య మానస (22) ఆత్మహత్య సంఘటనకు సంబంధించి ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. తన కూతురు మానసను రెండేళ్ల క్రితం లైన్‌తండాకు చెందిన భూక్య సురేష్‌కి ఇచ్చి వివాహం చేశామని, అప్పటి నుండి తన కూతురుని మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్న క్రమంలో మనస్తాపానికి గురై ఈనెల 23న ఎలుకలమందు తిన్నదని, ఆసుపత్రిలో చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేక ఈనెల 29న మృతి చెందిందని, ఆమె మృతికి భర్త సురేష్ కారణమని మృతురాలి తల్లి ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామానికి చెందిన గుగులోతు కవిత ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు ఐపిసి 306, 498/ఎ, 304 డిపి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. శవానికి గురువారం పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కోదండ రామాలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సేవ



చొప్పదండి ప్రభాతవార్త: కరీంనగర్ సమీపంలోని తీగలగుట్టపల్లి గ్రామం లో గల కోదండ రామాలయములో శ్రీరామనవమి సందర్భంగా సేవలను అందించేందుకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వెళ్లి సేవలను అందించారు. ఈ మేరకు కోదండ రామాలయం ఆలయ నిర్వహణ సభ్యులు సమాచారం అందించడంతో సుమారు 60 మందికి పైగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఉదయం నుండి ఆలయంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి జ్ఞాన సరస్వతి సేవాదల్ సభ్యులు సేవలను అందించారు. ఈ సందర్భంగా కోదండ రామాలయం ట్రస్టు నిర్వాహకులు జ్ఞాన సరస్వతి సేవాదల్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ టీమ్ లీడర్లు దండె రమాదేవి, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం మంగ, చిలుకనూరి శ్రీలక్ష్మి, గుర్రం రమాదేవి, ఆవునూరి శ్రీలక్ష్మి పలువురు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధిహామీ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులందరి సర్వీసులను రెగ్యులర్ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉపాధి ఉద్యోగులు కూడా ముందు వరసలో నిలిచి రాష్ట్ర ఏర్పాటులో తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఉపాధిహామీ చట్టం ద్వారా కూలీలకు పనులు కల్పించే దిశగా క్షేత్ర స్థాయిలో నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వెట్టి చాకిరి మాటే ఉండబోదని అనుకున్న ఉద్యోగులకు ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు నిరాశను మిగిలిస్తున్నదన్నారు. ప్రభుత్వానికి ఉపాధి ఉద్యోగులు తమ గోడు వెళ్లబోసుకున్నా ఫలితం లేకుండా పోతున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి హామీ ఉద్యోగుల సర్వీస్‌లు రెగ్యులర్ చేసి వారికి పేస్కేలు వర్తింపజేయాలని విష్ణువర్ధన్ కోరారు.

# ఘనంగా పాఠశాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వరంగల్ ప్రభాతవార్త మార్చి 30:

వరంగల్ తూర్పు ఏకశిలా నగరంలోని శ్రీ చానక్య విద్యానికేతన్ పాఠశాలలో 21వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఫేర్ తమదైన ప్రతిభలు నిరూపించారు. సామాజిక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ అచ్చ వినోద్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుండే మంచి అలవాట్లను అలవర్చు కోవాలని గురువుల ఆదేశాలతో నడుచుకోవాలని సూచించారు. చదువును కష్టపడి కాకుండా ఇష్ట పడి చదువు కోవాలని ప్రశాంత వాతావరణంలో చదువు కోవాలని అన్నారు. విద్యార్థి దశనుండే జీవిత గమ్యాలను ఎంచుకుని తల్లిదండ్రుల సలహాలు ఉపాధ్యాయుల సలహాలు తీసుకుని జీవితంలో ఎదగడానికి కృషి చేయాలనీ అన్నారు. చదువుతో పాటు సామాజిక సాంస్కృతిక వేడుకల్లో విద్యార్థులు పాల్గొవడంతో మానసిక ఉల్లాసం మనోధైర్యం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం విజేతలకు మేమేంటోలు అందజేశారు. శ్వేత, ఇర్ఫానా, కోమల, రజిత, శాలిని, శిరీష, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శం

- సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం
- భద్రాద్రి తరహాలో వల్మిడి దేవాలయ అభివృద్ధి
-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



పాలకుర్తి, మార్చి30 ప్రభాతవార్త : సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శమని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని వల్మిడిలోని శ్రీ సీతారామచంద్రస్వాముల వారి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయాకర్‌రావు దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు అందవేశారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సీతారాముల కల్యాణోత్సవాలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం లభిస్తుందన్నారు. పురాతన దేవాలయాల పునరుద్దరణ చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మరిన్ని దేవాలయాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సీఎం కేసీఆర్ ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్పుతున్నారన్నారు. కళ్యాణ మండపం తదితర పనులు వేగవంతంగా సాగుతున్నాయని అన్నారు. సీతారాములు ఆదర్శ దంపతులని ప్రపంచమంతా పాటించదగిన ప్రేమామృత మూర్తులు ఇంతటి గొప్ప మహిమాన్వితులు ఈ నేలపై నడయాడటం వారు తిరుగాడిన ఈ భూమిపై మనము ఉండటం మన అందరి అదృష్టం, పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. భద్రాద్రి దేవాలయానికి ఉన్నంత ప్రాశస్త్యం చరిత్ర వల్మిడి దేవాలయానికి కూడా ఉందని, భద్రాద్రి తరహాలోనే వల్మిడిని అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ సైతం పాలకుర్తి, బమ్మెర వల్మిడి గ్రామాలను కలుపుతూ ప్రముఖ చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వల్మిడి దేవాలయంలో ఈసారి శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా వైభోగంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఎంపీపీనల్లనాగిరెడ్డి, గ్రామసర్పంచ్ సైదులు, ఎంపీటీసీ సోమనారాయణ, దేవస్థానం చైర్మన్ జైహింద్, ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు వీరమల్ల బాబురావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పాలకుర్తి, బమ్మెర, విస్నూర్ గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం

పరిణయ మహోత్సవ వేళ శ్రీరామ నామంతో భక్తజనుల పులకింత





ఏటూర్‌నాగారం, మార్చి 30, ప్రభాతవార్త: స్థానిక శ్రీ సీతారామ చంద్రస్వామివారి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేద మంత్రోశ్చరణల నడుమ అర్చకులు నాగేశ్వరరావు శర్మ, మణిశర్మలు 12.5 నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణ కన్నుల పండుగగా నిర్వహించారు. పరిణయ మహోత్సవవేళ శ్రీ రామ నామంతో భక్త జనం పులకించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు ఖమ్మం అడిషనల్ కలెక్టర్ నూతి మధుసుధన్ దంపతులు సమర్పించారు. కళ్యాణ మహోత్సవం వేడకలలో భక్తుల సౌకర్యార్థం సకల ఏర్పాట్లను ఆలయ కమిటీ సమకూర్చింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్ దంపతులు, ఉపాధ్యక్షులు గాడిచర్ల సాంబయ్య, మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ఆలువాల శ్రీనివాస్, చెన్న ముత్తయ్య, చెన్న రాంబాబు, తాళ్లపల్లి నరేంధర్, అంజన్న మాలాధారులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి30 ప్రభాతవార్త : ప్రతీ మనిషి గుండెను పిండేసే హృదయవిధారక సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తానేదార్‌పల్లిలో జరిగింది. పదిహేను రోజుల్లో అనారోగ్యంతో ఒకే కుటుంబంలో ఇద్దరు మృతిచెందారు. పదిరోజుల క్రితం కొడుకు మృతిచెందగా ఆ తరువాత మూడురోజులకు తండ్రి మృతిచెందడంతో ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తానేదార్‌పల్లి గ్రామానికిచెందిన మాచర్ల రాజు గత సంవత్సరం నుంచి కాలేయం వ్యాధితో బాధపడుతూ మూడురోజుల క్రితం మరణించారు. అదేవిధంగా కుటుంబానికి ఆసరవుతాడు అనుకున్న రాజు కుమారుడు శ్రీరామ్ దాదాపు రెండుసంవత్సరాలుగా బోన్ క్యాన్సర్‌తో నరకయాతన అనుభవిస్తూ పదిరోజుల క్రితం మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న జనగామ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు చలించిపోయి గురువారం తానేదార్‌పల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రాజు కుమార్తె సౌజన్యకు రూ.5వేలు ఆర్థిక సాయం అందచేశారు. అలాగే సౌజన్య ఉన్నత చదువులకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్యపల్లెలో కన్నుల పండుగుగా సీతారాముల కళ్యాణం

రూ.1 లక్ష విలువచేసే సీతారాముల పంచలోహ విగ్రహాలు బహుకరించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్

హాజరైన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి



వెంకటాపూర్, మార్చి 30, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని మల్లయ్యపల్లె గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం గ్రామ సర్పంచ్ జాటోతు జగరాం-రుక్మాబాయ్‌ల ఆధ్వర్యంలో గురువారం కన్నుల పండుగగా, అంగరంగా వైభవంగా జరిగింది. మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ దంపతులతో పాటు బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. సీతారాం నాయక్ స్వగ్రామం మల్లయ్య పల్లె అయినందున ఆయన కళ్యాణ మహోత్సవానికి సీతారామచంద్రుల, లక్ష్మణ, ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలు సుమారు రూ. 1 లక్ష విలువ చేసేవి బహూకరించారు. అలాగే స్వామి వారికి సీతారాం నాయక్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితుల మధ్య హోమం కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టసుఖాల్లో శ్రీశ్రీ సీతారామచంద్ర మూర్తి ఆశీస్సులు, అనుగ్రహం మనందరిపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటూ గ్రామస్థులకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ జాటోతు జగరాం-రుక్మాబాయ్, ఎంపీటీసీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో అంగరంగ వైభవంగా



ములుగు, మార్చి 30, ప్రభాతవార్త : ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం స్థానిక శ్రీ రాముల వారి దేవస్థానంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి-లక్ష్మీ దంపతులు ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరై విజయవంతమయ్యేందుకు కృషి చేశారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హరిగోపుల్ల రవికుమార్-అరుణ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద కుమార స్వామి మాట్లాడుతూ ప్రజలందరు భక్తి శ్రద్దలతో ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి పండుగను జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. శ్రీశ్రీ సీతారామచంద్ర మూర్తి ఆశీస్సులు, అనుగ్రహం మనందరిపై ఎల్లప్పుడు ఉండాలని, కోరుకుంటూ ప్రజలకు శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనమ శ్రీనివాస్, వనమ వేణుగోపాల్, చిట్టిరెడ్డి మల్లారెడ్డి, చిట్టిరెడ్డి పాపిరెడ్డి, ఎడ్ల అనిల్ రెడ్డి, మాచర్ల రవి, హరి గోపుల సాంబయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.